వాయిస్ అఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
సోమవారం, డిసెంబరు 29, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## హైదరాబాద్‌లో యుద్ధ విమానాల తయారీ



భాగ్యనగరం త్వరలోనే భారీ రవాణా విమానాల తయారీ కేంద్రంగా (ఏరోస్పేస్ హబ్) మారబోతోంది. భారత వాయుసేన (ఐఏఎఫ్) తన అవసరాల కోసం 80 కొత్త సరుకు రవాణా విమానాలను కొనుగోలు చేయాలని నిర్ణయించడంతో, అంతర్జాతీయ దిగ్గజం లాక్‌హీడ్ మార్టిన్ తన 'సీ-130జే సూపర్ హెర్క్యులస్' విమానాలను హైదరాబాద్‌లోనే తయారు చేసేందుకు ఆసక్తి చూపుతోంది. ప్రస్తుతం ఈ విమానాలకు సంబంధించిన తోక భాగాలను హైదరాబాద్‌లోని 'టాటా లాక్‌హీడ్ మార్టిన్ ఏరోస్ట్రక్చర్స్' యూనిట్‌లో తయారు చేస్తున్నారు. ఇప్పటివరకు 250 యూనిట్లను అమెరికాకు పంపారు. వాయుసేనతో ఒప్పందం ఖరారైతే, అమెరికా వెలుపల ఈ విమానాలను పూర్తిస్థాయిలో తయారు చేసే ఏకైక కేంద్రంగా హైదరాబాద్ నిలుస్తుంది.

## 2025లో గర్వకారణమైన మైలురాళ్లు

కీలక రంగాల్లో, ప్రపంచ వేదికలపై ఎన్నో ఘనతలు సాధించాం
ఈ సంవత్సరం మనకు మహోన్నత విశ్వాసాన్ని ఇచ్చింది
'మన్ కీ బాత్'లో ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టీకరణ





## కేసీఆర్.. రూ.2 వేల కోట్ల లెక్క చెప్పు

2లో

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
అల్లుళ్లు దోచుకున్నట్లు కూతురు కవితే చెప్పింది
కేసీఆర్ అసెంబ్లీకి రాకుండా రూ.1.20 కోట్లు జీతం తీసుకున్నారు
నల్లగొండలో కాంగ్రెస్ ఆవిర్భావ సభ

నల్లగొండ టూటౌన్: 'అల్లుళ్లు హరీశ్‌రావు, సంతోశ్‌రావులు రూ. 2 వేల కోట్లు దోచుకున్నారని కేసీఆర్ సొంత కూతురు కవితే చెప్పింది. వాళ్లు దోచుకున్న



2లో

## 'పాలమూరు'కు బీఆర్ఎస్ ద్రోహాన్ని ఎండగట్టాలి

- కాళేశ్వరం వేగం పాలమూరుపై చూపలేదు: సీఎం రేవంత్
- కేసీఆర్ రీడిజైన్ చేసి రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని ధ్వజం
- కృష్ణా జలాలపై మంత్రి ఉత్తమ్‌తో కలిసి సమీక్ష

## జలాంతర్గామిలో ముర్ము విహారం

2 గంటల పాటు గడిపిన రాష్ట్రపతి
నేవీ చీఫ్‌తో కలిసి సాగర విహారం
అద్భుత అనుభవమంటూ వ్యాఖ్య



## జంతుబలి సంస్కృతి ప్రారంభించింది టీడీపీ నేతలే

- జగన్ ఫ్లెక్సీల వద్ద జంతుబలులు
- వైసీపీ కార్యకర్తలను అరెస్ట్ చేసిన పోలీసులు
- తీవ్రంగా స్పందించిన పేర్ని నాని
- గతంలో బాలయ్య సినిమాలు, బాబు పుట్టినరోజుకు ఇలా చేయలేదా అని ప్రశ్న



2లో

# అయోధ్య బాలరాముడ్ని దర్శించుకున్న సీఎం చంద్రబాబు....

### అయోధ్య రామజన్మభూమిని సందర్శించిన సీఎం

బాలరాముడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ముఖ్యమంత్రి
ఇదొక ప్రశాంతమైన, ఆధ్యాత్మిక అనుభూతి అన్న చంద్రబాబు
ఆలయ నిర్మాణ విశేషాలను అడిగి తెలుసుకున్న సీఎం
ప్రజల ఆకాంక్ష మేరకు జిల్లా పేరు కొనసాగింపు
స్వరూపంలో భారీ మార్పు
రాయచోటి బదులు మదనపల్లె కేంద్రంగా జిల్లా
కడపలోకి రాజంపేట.. తిరుపతిలోకి రైల్వేకోడూరు



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం నాడు అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాలరాముడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి వెంట పలువురు నేతలు ఉన్నారు. దర్శనం అనంతరం ఆలయ నిర్వాహకులు చంద్రబాబుకు ఆలయ నిర్మాణ శైలి, ఇతర విశేషాలను వివరించారు. ఆయన ఆసక్తిగా ఆలయ విశేషాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటన తనకు ఎంతో ప్రశాంతమైన, ఆధ్యాత్మిక అనుభూతిని ఇచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ పర్యటనపై చంద్రబాబు స్పందిస్తూ, "ఈరోజు అయోధ్యలోని దివ్యమైన, అద్భుతమైన శ్రీరామ జన్మభూమి మందిరంలో స్వామివారిని దర్శించుకుని పూజలు చేసుకునే భాగ్యం కలిగింది. మరోసారి ఇక్కడికి రావడం ఎంతో శాంతియుతంగా, ఆధ్యాత్మికంగా అనిపించింది. శ్రీరాముడి

- మిగతా 2వ పేజీలో

2లో



## నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు..

- నదీ జలాల పంపిణీ ప్రధాన ఎజెండాగా నేటి నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు
- ప్రత్యేక చర్చ కింద కృష్ణా జలాల అంశంపై వాడీవేడి చర్చ
- జీహెచ్‌ఎంసీ విస్తరణ, సరిహద్దుల నిర్ధారణ, జీఎస్టీ సవరణ తదితర మొత్తం ఏడు ఆర్డినెన్సులు
- డిప్యూటీ స్పీకర్‌నూ ఎన్నుకునే అవకాశం... నేటి బీఏసీ భేటీలో షెడ్యూల్ ఖరారు
- ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ హాజరుకానుండటంతో రాజకీయ వేడి
- బీఆర్ఎస్ హయాంలోని నిర్ణయాలను ఎండగట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్ అస్త్రాలు
- ప్రభుత్వ తీరును తిప్పికొట్టేందుకు సిద్ధమవుతున్న బీఆర్ఎస్
- జలాల పంపిణీలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై ఎదురుదాడికి బీజేపీ రెడీ

వాయిస్ టుడే

సోమవారం, డిసెంబరు 29, 2025

# జలాంతర్గామిలో ముర్ము విహారం

న్యూఢిల్లీ: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము 'ఐఎన్ఎస్ వాఘ్‌షీర్' జలాంతర్గామిలో ప్రయాణించారు. తద్వారా మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం తర్వాత జలాంతర్గామిలో పయనించిన రెండో రాష్ట్రపతిగా ముర్ము రికార్డు సృష్టించారు. ఆదివారం కర్ణాటకలోని కర్వార్ నావికా స్థావరం ఇందుకు వేదికైంది. త్రివిధ దళాల సుప్రీం కమాండర్ అయిన ముర్ము పూర్తిగా దేశీయంగా తయారైన కల్వరీ శ్రేణి అత్యాధునిక ఐఎన్ఎస్ వాఘ్‌షీర్ జలాంతర్గామిలో ఆదివారం ప్రయాణించారు. నావికా దళాధిపతి అడ్మిరల్ దినేశ్ కె.త్రిపాఠి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వాఘ్‌షీర్‌లో ముర్ము రెండు గంటలపాటు గడిపారు. జలాంతర్గామి పనితీరు గురించి అధికారులను ఆమె స్వయంగా అడిగి తెల్సుకున్నారు. అనంతరం జలాంతర్గామి సిబ్బందితో రాష్ట్రపతి సంభాషించారు. ఈ సందర్భంగా ఆమె నావికా దళ యూనిఫాం ధరించి ఆకట్టుకున్నారు. స్ఫూర్తినిచ్చింది: మేడిన్ ఇండియా సాఫల్యానికి తార్కాణమైన ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లో పయనించడం గొప్ప అనుభూతిని ఇచ్చిందని ముర్ము పేర్కొన్నారు. ప్రయాణానంతరం అందులోని అతిథుల పుస్తకంలో ముర్ము తన మనోభావాలకు అక్షర రూపమిచ్చారు. "జలాంతర్గామిలోకి ప్రవేశం, అందులో ప్రయాణం, సాహసికులైన నావికులు, నావికాధికారులతో విలువైన సమయం గడపడం నాకు మరపురాని అనుభూతిగా మిగిలిపోతాయి. 'వీర వర్చస్వ విజయ' అన్న స్వీయ స్ఫూర్తి వాక్యాన్ని ఐఎన్ఎస్ వాఘ్‌షీర్ నిత్యం నిజం చేసి చూపుతూ వస్తోంది. ఎన్నో సాహస కార్యాలను విజయవంతంగా నెరవేర్చింది. దాని సిబ్బంది నిరంతర అప్రమత్తత, అంకితభావం అబ్బురపరుస్తున్నాయి. వారి క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఉత్సాహం నాలోనూ మరెంతో స్ఫూర్తి నింపాయి. మన జలాంతర్గాములు, నావికా దళం ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు నిత్యం సన్నద్ధంగా ఉన్నాయని మరోసారి వాఘ్‌షీర్ సిబ్బంది చాటారు" అంటూ ఆమె కొనియాడారు. త్రివిధ దళాలతో సుప్రీం కమాండర్ తరచూ భేటీ అవుతూ స్ఫూర్తి నింపుతున్న క్రమానికి ఇది కొనసాగింపు అని రాష్ట్రపతి కార్యాలయం తర్వాత ఒక ప్రకటనలో పేర్కొంది. మన నావికా దళ వృత్తి నిబద్ధతకు, అద్భుత పాటవానికి, నిరంతర యుద్ధ సన్నద్ధతకు వాఘ్‌షీర్ జలాంతర్గామి అద్భుత ప్రతీక అని రాష్ట్రపతి కొనియాడినట్లు ఆ ప్రకటన పేర్కొంది. 2024 నవంబర్‌లో ముర్ము పూర్తిగా దేశీయంగా తయారైన ఐఎన్ఎస్ విక్రాంత్ యుద్ధ విమానంలో ప్రయాణించడం తెలిసిందే. 2006లో నాటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఐఎన్ఎస్ సింధురక్షక్ జలాంతర్గామిలో ప్రయాణించారు.

# జంతుబలి సంస్కృతి ప్రారంభించింది టీడీపీ నేతలే

రాష్ట్రంలో ఫ్లెక్సీల వద్ద జంతుబలులు ఇచ్చి రక్తతర్పణాలు చేసే సంస్కృతిని ప్రారంభించిందే తెలుగుదేశం పార్టీ అని వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర ఆరోపణలు చేశారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే, వైసీపీపై తప్పుడు ప్రచారం చేస్తూ కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. జగన్ పుట్టినరోజు సందర్భంగా రెండు వేర్వేరు ఘటనల్లో ఫ్లెక్సీల వద్ద జంతుబలి ఇచ్చారనే ఆరోపణలతో వైసీపీ కార్యకర్తలను అరెస్టు చేయడంపై పేర్ని నాని ఆదివారం స్పందించారు. "గతంలో బాలకృష్ణ సినిమా విడుదలైనప్పుడు, చంద్రబాబు పుట్టినరోజున టీడీపీ కార్యకర్తలు జంతుబలులు ఇవ్వలేదా? అప్పుడు ఈ చట్టాలు గుర్తుకు రాలేదా?" అని ఆయన ప్రశ్నించారు. కేవలం ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుని అరెస్టులు చేయడం రాజకీయ కక్ష సాధింపు కాదా అని నిలదీశారు. వైసీపీ హింసను ప్రేరేపిస్తోందని, భయాందోళనలు సృష్టిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు, హోంమంత్రి అనిత చేసిన వ్యాఖ్యలను నాని ఖండించారు. అరెస్టయిన కార్యకర్తలను నేరస్తుల్లా రోడ్లపై ఊరేగించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. "జంతుబలి ఇవ్వడం నిజంగా చట్టవిరుద్ధమైతే, రాష్ట్రవ్యాప్తంగా గ్రామ దేవతల జాతరల్లో జరిగే బలులను కూడా ప్రభుత్వం నిషేధించగలదా? లేక ఈ చట్టం కేవలం వైసీపీకి మాత్రమే వర్తిస్తుందా?" అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. తూర్పు గోదావరి, శ్రీ సత్యసాయి జిల్లాల్లో ఇటీవల జరిగిన ఈ ఘటనలకు సంబంధించి పోలీసులు మొత్తం 14 మంది వైసీపీ కార్యకర్తలను అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

# 2025లో గర్వకారణమైన మైలురాళ్లు



న్యూఢిల్లీ: 2025వ సంవత్సరంలో మన దేశానికి గర్వకారణమైన మైలురాళ్లు ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. జాతీయ భద్రత, క్రీడలు, నూతన శాస్త్రీయ ఆవిష్కరణలతోపాటు ప్రపంచంలో అతిపెద్ద వేదికలపై ఎన్నో ఘనతలు సాధించామని తెలిపారు. భారతదేశ ప్రభావం, కీర్తిప్రతిష్టలు అంతటా ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయని ఉద్ఘాటించారు. ప్రధాని మోదీ ఆదివారం 'మన్ కీ బాత్' భాగంగా దేశ ప్రజలను ఉద్దేశించి రేడియోలో ప్రసంగించారు. 2025లో ఇదే చివరి మన్ కీ బాత్. ఆపరేషన్ సిందూర్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ ఆపరేషన్ ప్రతి భారతీయుడి ఆత్మగౌరవానికి ప్రతీక అని స్పష్టంచేశారు. దేశ భద్రత విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీపడబోమన్న సందేశాన్ని ప్రపంచదేశాలకు ఇచ్చామని వివరించారు. నూతన భారతదేశం శక్తిసామర్థ్యాలు ప్రపంచానికి తెలిసొచ్చాయని అన్నారు. దేశ భద్రత పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదొక నిదర్శనమని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రతి ఒక్కరూ మాతృభూమి పట్ల ప్రేమ, ఆరాధనతోపాటు భావోద్వేగాలు, కృతజ్ఞతలను విభిన్న రూపాల్లో వ్యక్తం చేశారని ప్రధానమంత్రి వెల్లడించారు.

**చిరస్మరణీయమైన సంవత్సరం**

"ఆపరేషన్ సిందూర్ నాటి అదే స్ఫూర్తి వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగానూ ప్రజల్లో కనిపించింది. నా పిలుపునకు వారు ఉత్సాహంగా స్పందించారు. జాతీయ గీతం 150 ఏళ్ల వేడుకలో పాల్గొన్నారు. సోషల్ మీడియాలో సందేశాలు పంచుకున్నారు. క్రీడల విషయంలో 2025 మనకు చిరస్మరణీయమైన సంవత్సరం. పురుషుల క్రికెట్ జట్టు ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ సాధించింది. మహిళల క్రికెట్ జట్టు మొట్టమొదటిసారిగా ప్రపంచ కప్‌ను సొంతం చేసుకుంది. అంధుల టీ20 ప్రపంచ కప్‌లో మన మహిళల జట్టు విజేతగా నిలిచి, చరిత్ర సృష్టించింది. ఆసియా కప్ టీ20 , పారా అథ్లెటిక్స్‌లో మన క్రీడాకారులు అద్భుతమైన విజయాలు సాధించారు. మువ్వన్నెల జెండాను సగర్వంగా రెపరెపలాడించారు.

**కన్నడనాడు, నుడి నమ్మ హెమ్మే**

భారతీయ భాషలు, సంస్కృతి ప్రపంచమంతటా విస్తరిస్తున్నాయి. వేలాది కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫిజీ దేశంలో తమిళ భాషకు ప్రాచుర్యం లభిస్తోంది. కొత్త తరాన్ని ఈ భాషతో అనుసంధానించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. దుబాయ్‌లో నివసించే కన్నడ కుటుంబాలు కన్నడ పాఠశాలను ప్రారంభించాయి. పిల్లలకు కన్నడ భాష నేర్పిస్తున్నాయి. కన్నడనాడు, నుడి నమ్మ హెమ్మే(కన్నడ భూమి, కన్నడ భాష మనకు గర్వకారణం). జమ్మూకశ్మీర్‌లోని బారాముల్లాకు సంబంధించిన మూడు బౌద్ధ స్తూపాల పాత ఫోటో ఒకటి ఫ్రాన్స్ మ్యూజియంలో కనిపించింది. కశ్మీర్‌కు రెండు వేల ఏళ్ల మహోన్నత చరిత్ర ఉంది. పురాతన కాలం నాటి మానవ నిర్మిత కట్టడాలు, వస్తువులు అక్కడ లభ్యమయ్యాయి. కశ్మీర్ గత వైభవాన్ని అవి మనకు తెలియజేస్తున్నాయి. మణిపూర్ రాష్ట్రంలో మారుమూల ప్రాంతానికి చెందిన 40 ఏళ్ల శ్రీరామ్ మొయిరంగ్‌థెమ్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఎందుకంటే అతడు తన గ్రామానికి విద్యుత్‌ను తీసుకొచ్చాడు. సౌర విద్యుత్‌తో వందలాది ఇళ్లల్లో వెలుగులు నింపుతున్నాడు. మనసు ఉంటే మార్గం ఉంటుందని మరోసారి నిరూపించాడు. సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవాలని పెద్ద ఎత్తున ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాడు. దాంతో అక్కడ నిరంతరాయంగా విద్యుత్ అందుతోంది. ప్రజలు ప్రయోజనం పొందుతున్నారు. 'పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన' కింద సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి రూ.80 వేల చొప్పున అందజేస్తోంది. అర్హులైన ప్రజలు ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలి.

# అయోధ్య బాలరాముడ్ని దర్శించుకున్న సీఎం చంద్రబాబు...

(మొదటి పేజీ తరువాయి)

విలువలు, ఆదర్శాలు మనందరికీ శాశ్వతమైన పాఠాలు. ఆ అవి మనకు ఎల్లప్పుడూ మార్గనిర్దేశం చేస్తూ, స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు. అంతకుముందు, బాలరాముడి దర్శనార్థం అయోధ్య చేరుకున్న చంద్రబాబుకు దేవాలయ అధికారులు, ఉత్తరప్రదేశ్ ఎన్డీఏ నాయకులు ఘన స్వాగతం పలికారు. న్నమయ్య పేరుతో జిల్లా ఉండాలన్న ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంది. అన్నమయ్య జిల్లా పేరును కొనసాగించాలని నిర్ణయించింది. ప్రస్తుతమున్న జిల్లా భౌగోళిక స్వరూపం దాదాపుగా మారనుంది. ప్రస్తుతం రాయచోటి కేంద్రంగా ఉన్న అన్నమయ్య జిల్లా ఇక మదనపల్లె కేంద్రంగా ఉంటుంది. ఇదివరకే ప్రకటించిన మదనపల్లె కేంద్రంగా ఏర్పాటు చేసే జిల్లాను అన్నమయ్య జిల్లాగా వ్యవహరిస్తారు. రాయచోటి కూడా ఇదే జిల్లాలో ఉంటుంది. దీంతో రాజంపేట జిల్లా కేంద్రంగా ఉండాలన్న కొందరి డిమాండ్లకు, రాయచోటినే కొనసాగించాలన్న ఆందోళనలకు తావివ్వకుండా మదనపల్లె హెడ్‌క్వార్టర్స్‌గా అన్నమయ్య జిల్లాను కొనసాగిస్తారు. కొత్తగా ప్రకటించినట్టు మదనపల్లె జిల్లా పేరు మాత్రం ఉండదు. ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు వద్ద జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో ఉన్న రాజంపేటను కడప జిల్లాలో, రైల్వేకోడూరును తిరుపతి జిల్లాలో కలపాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. మిగిలిన రాయచోటి



అన్నమయ్య జిల్లాలో కొనసాగనుంది. రెవెన్యూ శాఖ ఈ మేరకు ప్రతిపాదనలు రూపొందించి మంత్రివర్గ ఆమోదం కోసం సోమవారం ఫైలు పంపించనుంది. ఆ తర్వాత జిల్లాల ఏర్పాటుపై ఫైనల్ గెజిట్ నోటిఫికేషన్లు విడుదలవుతాయి. ఈ విషయంలో దాదాపుగా నిర్ణయం తీసుకున్నట్లే అని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఒకవేళ మంత్రివర్గ భేటీలో ఏదైనా అనూహ్య చర్చ జరిగి ముఖ్యమంత్రి మార్పులు సూచిస్తే ఆ దిశగా సవరణలు ఉంటాయి. మార్పులూ ప్రతిపాదించకపోతే ఇదే పద్ధతిలో అన్నమయ్య జిల్లా స్వరూపం ఉంటుందని తెలిసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు క్యాంపు కార్యాలయంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ అంశంపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, హోం శాఖ మంత్రి అనిత, రెవె న్యూ స్పెషల్ సీఎస్ సాయిప్రసాద్, సీసీఎల్ఏ జి.జయలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు. పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ జూమ్‌కాల్ ద్వారా మీటింగ్‌లో పాల్గొన్నారు.

# కేసీఆర్.. రూ.2 వేల కోట్ల లెక్క చెప్పు

రూ.2 వేల కోట్లకు లెక్కలు చెప్పు కేసీఆర్‌అని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కాలేజీ మైదానం నుంచి కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పెద్ద గడియారం సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడారు.దగత 24 నెలలుగా కేసీఆర్ అసెంబ్లీకి రాకుండా రూ.1.20 కోట్ల జీతం తీసుకున్నారని మంత్రి విమర్శించారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఎవరూ భయపడరని, ఆ మొనగాడిని ఉతికి ఆరేస్తామని అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రామ, గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చారన్నారు. కానీ కేసీఆర్ సీఎం అయిన తర్వాత ఒక్క రేషన్‌కార్డు, ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. నల్లగొండ జిల్లా కనగల్ %-%గుర్రంపోడు మండలాల మధ్య నుంచి అమరావతికి ఎక్స్‌ప్రెస్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని ఫ్యూచర్ సిటీ నుంచి ఏపీలోని అమరావతి వరకు రూ.20 వేల కోట్లతో నిర్మించనున్న ఎక్స్‌ప్రెస్‌వే రహదారి సర్వే ప్రారంభమైందని, ఈ రోడ్డు కనగల్, గుర్రంపోడు మండలాల మధ్య నుంచి అమరావతికి వెళుతుందని స్పష్టం చేశారు. కాగా, పదవులు శాశ్వతం కాదని తాను ఢిల్లీకి వెళ్లకున్నా మంత్రి పదవి వచ్చిందని అన్నారు.

# 'పాలమూరు'కు బీఆర్ఎస్ ద్రోహాన్ని ఎండగట్టాలి



హైదరాబాద్: పాలమూరు%-%రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి బీఆర్ఎస్ చేసిన అన్యాయాన్ని ఆధారాలతో ఎండగట్టాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశించారు. జూరాల ప్రాజెక్టు నుంచి నీళ్లను తరలించడానికి 2013లో ఈ ప్రాజెక్టును నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించగా, జూరాల ప్రాజెక్టు పూర్తిగా తెలంగాణ ఆధీనంతో ఉండటంతో ఎలాంటి సమస్యలు వచ్చేవి కావని గుర్తుచేశారు. జూరాలకు వచ్చే నీళ్లను వచ్చినట్టు పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా తరలించుకోవడానికి అవకాశం ఉండేదన్నారు. జూరాలకు బదులు శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీళ్లను తరలించడానికి పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టును నాటి సీఎం కేసీఆర్ రీడిజైన్ చేసి రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టు, కృష్ణా జలాల అంశంపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి ఆదివారం ఆయన సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అనుసరించిన వేగాన్ని పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో అనుసరించలేదని గత బీఆర్ఎస్ సర్కారును సీఎం రేవంత్ ఎండగట్టారు. శ్రీశైలం ఉమ్మడి ప్రాజెక్టు కావడంతో పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టుకి అనుమతులు, నీటి కేటాయింపుల విషయంలో ఏపీ అభ్యంతరాలు వ్యక్తం చేస్తోందన్నారు. జూరాల నుంచే ప్రాజెక్టును చేపట్టి ఉంటే ఇప్పటికే నిర్మాణం పూర్తయ్యేదని, అంచనా వ్యయం కూడా పెరిగేది కాదని చెప్పారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో 2014కి ముందు ప్రతిపాదించిన/నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు కల్పించిన రక్షణ సైతం పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టుకు వర్తించేదన్నారు. ఈ ప్రాజెక్టుకి కేటాయించిన 90 టీఎంసీల్లో గోదావరి జలాల మళ్లింపు ద్వారా లభ్యతలోకి వచ్చిన 45 టీఎంసీలూ ఉన్నాయని, వాటిని ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు పునఃకేటాయింపులు జరిపే అంశం కృష్ణా ట్రిబ్యునల్%-%2 పరిధిలో పెండింగ్‌లో ఉందని గుర్తు చేశారు. మైనర్ ఇరిగేషన్‌లో పొదుపు చేసిన మిగిలిన 45 టీఎంసీలతో ప్రాజెక్టుకి తొలి దశ అనుమతులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని, ఏడాదిలోగా ట్రిబ్యునల్ విచారణ పూర్తైతే.. మిగిలిన 45 టీఎంసీల కేటాయింపులూ వస్తాయని స్పష్టం చేశారు. పూర్తిగా 90 టీఎంసీలను వాడుకోవాలనే సంకల్పంతో తమ ప్రభుత్వం ఉందన్నారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేసే ఉద్దేశం గత బీఆర్ఎస్ సర్కారుకు లేదని ఆరోపించారు. ఇప్పుడూ తప్పుడు ఆరోపణలతో అడ్డంకులు సృష్టిస్తోందని మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కృష్ణా బేసిన్‌లోని పెండింగ్ ప్రాజెక్టులను సైతం ఎందుకు పూర్తి చేయలేకపోయారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 2014కు ముందు పెండింగ్‌లో ఉన్న కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్, ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులు 2023లో బీఆర్ఎస్ అధికారం నుంచి దిగే నాటికి అలానే పెండింగ్‌లో ఉండిపోయాయన్నారు. బీఆర్ఎస్ చేసిన ద్రోహంతోనే కృష్ణా జలాల విషయంలో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందన్నారు. శ్రీశైలం నుంచి ఏపీ 2004%-%14 మధ్య తరలించుకున్న నీళ్లతో పోల్చితే 2014%-%23 మధ్య తరలించుకున్న నీళ్లు చాలా ఎక్కువని గుర్తుచేశారు. ఏపీ అక్రమంగా చేపట్టిన పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంపు, రాయలసీమ ఎత్తిపోతల వంటి ప్రాజెక్టులకు కేసీఆర్ పూర్తిగా సహకరించారని ఆరోపించారు. ఇలాంటి వివరాలతో అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్‌ను ఎండగట్టడానికి నివేదికలు సిద్ధం చేయాలని నీటిపారుదల శాఖను ఆదేశించారు.

# ప్రధాని మోడీ రాజీనామా చేయాలని సీఎం యోగి డిమాండ్!

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు సంబంధించిన ఒక వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అవుతోంది. ఆ వీడియోలో బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై జరుగుతున్న వేధింపులను ప్రస్తావిస్తూ.. బంగ్లాదేశ్‌పై దాడి చేయలేకపోతే ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేసినట్లు వీడియోలో ఉంది. అలాగే పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌ను బెదిరించినట్లుగా కూడా ఆ క్లిప్‌లో వినిపిస్తోంది. ఈ వీడియోను ఓ మీడియా సంస్థ దర్యాప్తు చేసింది. అందులో ఈ వీడియో పూర్తిగా డీప్‌ఫేక్ అని తేలింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాయంతో ఈ వీడియోను ఎడిట్ చేసినట్లు నిర్ధారణ అయింది. నిజమైన వీడియోలో యోగి ఆదిత్యనాథ్ బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అఘాయిత్యాల అంశాన్ని లేవనెత్తారు కానీ, వైరల్ వీడియోలో చెప్పినట్లుగా ప్రధాని రాజీనామా చేయాలన్న మాటలు గానీ, ఇతర దేశాలపై బెదిరింపులు గానీ చేయలేదు. డిసెంబర్ 25, 2025న ఇన్‌స్టాగ్రామ్ యూజర్ %అఋఎ-స్త్రఙఅయ%బిబి ఈ వీడియోను షేర్ చేశాడు. "బంగ్లాదేశ్ పాకిస్థాన్ నుంచి విడిపోయి ఉండకపోతే హిందువులను ఇలా కాల్చేవారు కాదు.. ప్రధాని మోడీజీ, మీరు బంగ్లాదేశ్‌పై దాడి చేయలేకపోతే మీ పదవికి రాజీనామా చేయండి. మేము ధార్మిక సైనికులం, అఖండ భారత్‌లో భాగంగా బంగ్లాదేశ్‌ను తిరిగి స్వాధీనం చేసుకుంటాం.. ఇవన్నీ పాకిస్థాన్‌కు చెందిన ఆసిమ్ మునీర్ పన్నాగం.. పాకిస్థాన్ తన హద్దుల్లో ఉండేలా మునీర్‌పై చర్యలు తీసుకోవాలి." అని ఆ వీడియోలో యోగి అన్నట్లు ఉంది. ఈ వీడియో నిజమా కాదా తెలుసుకునేందుకు మీడియా సంస్థ గూగుల్ సెర్చ్ చేసింది.

# నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు.

హైదరాబాద్: నదీ జలాల పంపిణీ అంశమే ప్రధాన ఎజెండాగా సోమవారం అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. కృష్ణా జలాల విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలపై ఈ సమావేశాల్లో వాడీవేడి చర్చ జరగనుంది. ఇందుకోసం అధికార కాంగ్రెస్‌తోపాటు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, లెఫ్ట్ పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ తీసుకున్న నిర్ణయాలను ఎండగట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్ అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకుంటుండగా, కాంగ్రెస్ వాదనలను సమర్థంగా తిప్పికొట్టడంతోపాటు తాము తీసుకున్న పకడ్బందీ చర్యలను ఆధారాలతో సహా ప్రజల ముందు పెట్టేందుకు బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. ఈ రెండు పార్టీలు నదీ జలాల విషయంలో అనుసరిస్తున్న వైఖరిపై ఎదురుదాడి చేస్తామని బీజేపీ చెబుతుండగా, ఈ చర్చలో తమ వంతు పాలుపంచుకునేందుకు ఎంఐఎం, సీపీఐ కూడా రెడీ అయ్యాయి. ఈసారి అసెంబ్లీ సమావేశాలకు ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో కేసీఆర్ కూడా హాజరుకానుండటంతో చలికాలంలో అసెంబ్లీ వేదికగా నీటి మంటలు పుట్టనున్నాయి. శీతాకాల సమావేశాల్లో భాగంగా శాసనసభ, శాసన మండలి సోమవారం ఉదయం 10:30 గంటలకు కొలువు తీరనున్నాయి. గతంలో ప్రభుత్వం తీసుకొచ్చిన ఏడు ఆర్డినెన్సులను తొలిరోజే అసెంబ్లీ ముందుకు తేనున్నారు. ఈ జాబితాలో జీహెచ్ఎంసీ విస్తరణ, సరిహద్దుల నిర్ధారణ, శివారులోని 27 మున్సిపాలిటీల విలీనం, జీఎస్టీ సవరణ, ముగ్గురు పిల్లలున్నా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం తదితరాలున్నాయి. సోమవారం సభ ప్రారంభం కాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ వస్తు సేవల పన్ను (సవరణ)%-%2025 ఆర్డినెన్సును సభ ముందుంచుతారు.

# కడ్తాల్ మహేశ్వర మహా పిరమిడ్‌లో... కన్నులపండువగా పత్రీజీ ధ్యాన మహాయాగం

## ఎనిమిది రకాల మానవులు ఉంటారు: బ్రహ్మర్షి పత్రీజీ



హైదరాబాద్, డిసెంబర్ 28: మనుషులో ఎనిమిది స్థితులుంటాయని బ్రహ్మర్షి పత్రీజీ వీడియా సందేశంలో తెలిపారు. మొదటిదైన మూలధార స్థితిలో ఉన్నవారికి ఎలాంటి జీవిత లక్ష్యం ఉండదన్నారు. రెండవది స్వాధిష్టానం స్థితిలో ఉన్నవారు నేను గొప్పవాడిని అనే అహంకారం కలిగి ఉంటారని, మూడోవదైన మణిపూరక స్థితిలో గల వారు పైన పటారం లోన లోటారం అనే విధంగా ఉంటారని, నాలుగోదైన అనాహతచక్రంలో ఉన్నవారు ముని లాగా మౌనంగా ఉంటారని, ఐదవదైన విశుద్ద చక్రంలో ధ్యానయోగిలా ఉంటారని, ఆరోవ స్థితి అయిన ఆజ్ఞాచక్రంలో ఉన్నవారి మాటే వేదమవుతుందని చెప్పారు. అలాగే ఏడవదైన సహాస్రార స్థితిలో ఉన్నవారు సేవా భావం కల్గివుంటారని, ఏదైన కాని, ఉంటే ఉండని, పోతేపోని అనే వారు ఎనిమిదవ స్థితిలో ఉండేవారని, వారే పిరమిడ్ మాస్టర్లని స్పష్టం చేసారు .మరో సందేశంలో ఏది నిత్యమో ఆదే సత్యమని, మనం దేని వెంబడి పరిగెడుతున్నామో తెలుసుకోవాలన్నారు. ఆత్మ, చైతన్యం మాత్రమే నిత్యం అని స్పష్టం చేసారు.

### ప్రాచీనకాలం నుంచి ఆనాపానసతి ఉంది

**– డాక్టర్ యుగందర్**

ప్రాచీన కాలం నుంచి ఆనాపాససతి ఉందని, వేదాల్లో, ఉపనిషత్తులో కూడా చెప్పబడిందని డాక్టర్ యుగేందర్ తెలిపారు. అదేవిధంగా గౌతమి బుద్ధుడు , ఓషో లాంటి వారు కూడా ఆనాపానసతి గురించి తెలియజేసారని చెప్పారు. మనసు అస్తవ్యస్తంగా ఉన్నప్పుడు శ్వాస ఒక రకంగా ఉంటుందని, కళ్ళు మూసుకుంటే అనేక రకాలుగా ఉంటుందని చెప్పారు. శ్రవణం కూడ ధ్యానమే అని స్పష్టం చేసారు. ఎలాంటి ప్రయత్నం లేకుండా శ్వాస ఎలా ఉంటే ఆలానే గమనించాలని సూచించారు .ఉచ్ఛ్వాస నిచ్ఛ్వాస లో నిచ్ఛ్వాస ఎంతో ముఖ్యమైనదని, నిచ్ఛ్వాసలో చివరి క్షణం మరింత ముఖ్యమైనదని తెలిపారు. ఈ స్థితి లో శ్వాస శక్తి లాగా మారుతుందని, ఆతర్వాత చైతన్యగా మారి మూలచైతన్యంలోకి వెళుతుందని చెప్పారు. ఈ సమయంలో మన ఆలోచనలు, మన భావోద్వేగాల పరిశుద్ధి జరుగుతోందని, పరిశుద్ధి జరిగిన తర్వాత జరిగేదానిని నిర్వాణ అంటారని తెలిపారు .అనాపానసతిని వేదాల్లో ప్రాణప్రాణి సృతి అంటారని వెల్లడించారు. ధ్యాస అతి ముఖ్యమైనదని, దృష్టి నుంచి ధ్యాస తయారవుతుందని నిర్మలంగా, తదేకంగా, దయగా చిన్నపిల్లాడిలా ధ్యాసపై దృష్టి పెట్టాలని సూచించారు. ధ్యాన శ్వాస, ధ్యాస, ధారణ,



ధ్యానంతో ధ్యాన స్థితిలోకి వెళుతామని, ధ్యానస్థితి అంటే ఆత్మస్థితి అని, ఈ స్థితిని అనుభవించాలంటే 8 పద్దతులను ఆచరించాల్సి ఉంటుందని చెప్పారు.

ప్రతీజీ ధ్యాన మహాయాగంలో ప్రతి రోజు ప్రదర్శిస్తున్న రూరల్ మాస్టర్ల ఏవీలు ధ్యానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లా పూడిమడక గ్రామానికి చెందిన పిరమిడ్ మాస్టర్ సన్యాసిరావు ఏవీ ధ్యానులకు ఎంతో ప్రేరణనిచ్చింది. ఈ సందర్భంగా సన్యాసిరావు మాట్లాడుతూ తాను ట్రైన్ లో షిరిడి వెళుతుండగా చదివిన పుస్తకం తన జీవితాన్నే మార్చివేసిందని చెప్పారు. ధ్యాన మార్గంలోకి రాకముందు చనిపోదామనుకున్న తాను ధ్యానమార్గంలోకి వచ్చిన తర్వాత తన జీవితం ఎంతో ఆనందదాయకంగా మారిందని చెప్పారు. అయితే తమది మత్స్యకారుల గ్రామమని, అక్కడ మగవాళ్లు విపరీతంగా మద్యం తాగి ఆడవాళ్లను హింసించేవారని, దీంతో తన గ్రామస్తుల్లో మార్పు తీసుకొచ్చేందుకు గ్రామంలో తన ఇంటిముందే ధ్యాన మందిరాన్ని నిర్మించి ధ్యాన ప్రచారం మొదలుపెట్టానని చెప్పారు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైన భయపడకుండా ధ్యానం, శాకాహార ప్రచారం చేస్తున్నానని తెలిపారు. పూడిమడక గ్రామాన్ని ప్రతి పిరమిడ్ మాస్టర్ సందర్శించాలని ఆహ్వానించారు

### స్త్రీయే వెలుగు అంశం

పత్రీజీ ధ్యాన మహాయాగంలో ఏడవ రోజు నిర్వహించిన జ్ఞాన సభ కార్యక్రమంలో "స్త్రీయే వెలుగు" అనే అంశం గురించి చర్చాకార్యక్రమం జరిగింది. ఇందులో ధ్యాన జగత్ మాసపత్రిక చీఫ్ ఎడిటర్ స్వర్ణలత,

సేత్ కౌన్సిలర్ శ్రీనివాసరావు, సీనియర్ మాస్టర్ సురేష్, పత్రీజీ వెజిటేరియన్ మూమెంట్ ఫౌండర్ సుమంగళి, స్పిరిచ్యువల్ న్యూ ఏజీ సైన్స్ మాగజైన్ మేనేజింగ్ ఎడిటర్ సృజన, సీనియర్ మాస్టర్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ స్వర్ణలత మాట్లాడుతూ స్త్రీ తత్వం, ప్రతి మనిషిలో ఉంటుందని తెలిపారు. స్త్రీ తత్వం అంటే సహనం, అవగాహన, త్యాగం, ఒర్పు, మృదుతత్వం వంటి లక్షణాలను కలిగివుంటారని చెప్పారు. మాస్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ స్త్రీ ఇద్దరికి తల్లి అవుతుందని, స్త్రీ నుంచే కుటుంబానికి శక్తి అందుతుందని చెప్పారు. మాస్టర్ సురేష్ మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్నీ చేయగల సమర్థులన్నారు. సృష్టిలో ఉన్నవన్నీ కూడా ఓ స్త్రీలో ఉండడం వలన స్త్రీని సృష్టితో పోలుస్తారని మాస్టర్ సృజన వెల్లడించారు. ధ్యానం ద్వారా స్త్రీ తత్వం తెలుసుకుంటామని చెప్పారు. సాధారణ మహిళగా ఉన్న తాను ధ్యానం ద్వారానే నేడు పలు ప్రాంతాల్లో తిరిగుతూ ధ్యానం, శాకాహారం ప్రచారం చేయగల్గుతున్నానని మాస్టర్ సుమంగళ తెలిపారు.

## గొర్ల లక్ష్మీనారాయణ దశదినకర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



హైద్రాబాద్ (వాయిస్ టుడే): హైదరాబాద్ కొత్తపేటలో దివంగత గొర్ల లక్ష్మీనారాయణ దశదినకర్మ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత ప్రత్యేకంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె లక్ష్మీనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇలాంటి బాధాకర సమయంలో కుటుంబానికి ధైర్యం నింపాలని ఆమె ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యాదగిరిగుట్ట టౌన్ ప్రెసిడెంట్ పాపట్ల నరహరి, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం శాంతియుత వాతావరణంలో సాగింది. దివంగత గొర్ల లక్ష్మీనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని పాల్గొన్న నాయకులు ఆకాంక్షించారు.



## ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులుగా మోత రోహిత్ ప్రమాణ స్వీకారం

హైదరాబాద్, డిసెంబర్ 28: ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులుగా మోత రోహిత్ ప్రమాణ స్వీకార మహోత్సవంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు%డ% మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ నవాబ్ ముజాహిద్ అలంఖాన్ పాల్గొని ప్రసంగించారు. ఆదివారం ఇందిరా భవన్ లో ఖైరతాబాద్ నూతన జిల్ల అధ్యక్షులు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ విచ్చేసి నూతన డీసీసీ అధ్యక్షుడిగా మోత రోహిత్ ముదిరాజ్ కి హార్థిక శుభాకాంక్షలు చేయడం జరిగింది. అంతకు ముందు గన్ పార్క్ దగ్గర అమర వీరుల స్థూపానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి అక్కడి నుంచి కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున గాంధీ భవన్ కు ర్యాలీ గా రావడం జరిగింది. కార్యక్రమంలో పశు వర్ధిక మరియు క్రీడల శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ముదిరాజ్ గారు, మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు , రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , టిపిసిసి ఉపాధ్యక్షులు %డ% మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ నవాబ్ ముజాహిద్ అలంఖాన్ , అంబర్పేట నియోజకవర్గ ఇంచార్జ్ రోహిన్ రెడ్డి , నాంపల్లి ఇంచార్జ్ ఫిరోజ్ ఖాన్, సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు దీపక్ జాన్ , కార్వాన్ ఇంచార్జ్ మహమ్మద్ ఉస్మాన్ గారు, కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి , కాంగ్రెస్ పార్టీ జిల్ల సీనియర్ నాయకులు, వైస్ ప్రెసిడెంట్లు, జనరేట్ సెక్రటరీలు, సెక్రటరీలు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ సర్కిల్ పేరును మార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము

## బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, డిసెంబర్ 27 : తెలంగాణ రాష్ట్రంలో జీహెచ్ఎంసి తో పాటు అన్ని కార్పొరేషన్ లలో అభివృద్ధి లో మొదటి స్థానంలో నిలిచిన పీర్జాదిగూడ కార్పొరేషన్ అన్ని కార్పొరేషన్లకు, మున్సిపాలిటీకు రోల్ మోడల్ గా నిలిచి అనేక అవార్డులను పొందిన పీర్జాదిగూడ కార్పొరేషన్ వివిధ కార్పొరేషన్, మునిసిపాలిటీ ల అధికారుల బృందాలకు అభివృద్ధిలో స్టడీ టూర్ అందించిన పీర్జాదిగూడ కార్పొరేషన్,ఎవరు గుర్తుపట్టని పీర్జాదిగూడ ప్రాంతాన్ని రాష్ట్ర మరియు దేశ స్థాయిలో పేరు రావడానికి కృషి చేసి ఫలితాలు సాధించిన గత పాలకవర్గం.జీహెచ్ఎంసి లో కలిసే సర్కిల్ కి పీర్జాదిగూడ పేరునే కేటాయించాలని డిమాండ్.

### పేరు మార్చడంలో రాజకీయ నాయకుల ప్రమేయం.

జీహెచ్ఎంసి విస్తరణలో భాగంగా పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ కూడా విలీనం అయిన విషయం విదితమే..అలాగే పీర్జాదిగూడ సర్కిల్ పేరు కేటాయించి ఇప్పుడు పీర్జాదిగూడ సర్కిల్ పేరుని తొలగించడాన్ని బీఆర్ఎస్ పార్టీ పిఎంసి ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. పీర్జాదిగూడ సర్కిల్ గా పేరు ను కేటాయించాలని డిమాండ్ చేశారు. కేవలం 5 సంవత్సరాల సమయంలో కార్పొరేషన్ పాలకవర్గం మేయర్ చేసిన అభివృద్ధి దేశంలో, రాష్ట్రంలో అనేక అవార్డులను తెచ్చిపెట్టడమే కాక అనేక కార్పొరేషన్ మరియు మునిసిపాలిటీల నుండి అధికారులు స్టడీ టూర్ చేసేలా, పర్యటించేలా చేసిందని చెప్పాలి. అసెంబ్లీలో సైతం పలుసార్లు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి గురుంచి ప్రస్తావించడం గమనార్హం. తడి,పొడి చెత్త ను వేరువేరుగా సేకరించడం, వ్యర్థాలతో ఎరువులను తయారు చేయడం, చెత్త డంపింగ్ లేకుండా చూడడం, అట్టి వ్యర్థాల



ద్వారా ఆదాయాన్ని పొందడం, అధునాతన స్మశాన వాటికను అన్ని మతాల వారికి ఒకే దగ్గర అభివృద్ధి చేయడం, అత్యదిక శాతం గ్రీనరీని తయారు చేయడం, అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ని ఏర్పాటు చేయడం, %ఖీూూ% ప్లాంట్ ని ఏర్పాటు చేసి మల,మూత్ర వ్యర్థాలను ఎరువుగా మార్చడం, వరదల్లో తెగిపోయిన చెరువు కట్టలను మినీ ట్యాంక్ బండ్ గా పునర్నిర్మించడం, కరోనా ఐసోలాషన్ సెంటర్ లతో అనేక మందికి వైద్యం అందించడం, సెట్విన్ ద్వారా అనేక మంది మహిళకు, యువతీ యువకులకు వృత్తి మెలకువలు నేర్పించి ఉపాధి అవకాశాలను కల్పించడం ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పీర్జాదిగూడ పేరును రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపిన ఘనత. అలాంటి పీర్జాదిగూడ సర్కిల్ పేరును మారుస్తూ రాజకీయం చేయడం తగదని మొదట కేటాయించినట్లు పీర్జాదిగూడ సర్కిల్ పేరు ఉండాలని డిమాండ్ చేశారు.



## పి జె ఆర్ కు నివాళులర్పించిన టిపిసిసి ఉపాధ్యక్షులు నవాబ్ ముజాహిద్ అలంఖాన్

ఖైరతాబాద్, డిసెంబర్ 28: స్వర్గీయ పి. జనార్దన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఖైరతాబాద్ సర్కిల్ నందు ఆ మహనీయుని విగ్రహానికి పలువురు నేతలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు, మైనారిటీ శాఖ మంత్రివర్యులు మహమ్మద్ అజారుద్దీన్, కార్మిక శాఖ మంత్రివర్యులు వివేక్ వెంకట స్వామి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ %డ% మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ నవాబ్ ముజాహిద్ అలంఖాన్, సూర్యాపేట ఇన్చార్జ్ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, స్థానిక కార్పొరేటర్ విజయ రెడ్డి ఇతర ముఖ్య కాంగ్రెస్ నాయకులు పి.జె.ఆర్ అభిమానులు పాల్గొని ప్రసంగించారు. పీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూ పి. జనార్ధన్ రెడ్డి గారు గొప్ప నాయకులు, కాంగ్రెస్ పార్టీ నుంచి సీఎల్పీ లీడర్ గా ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా, కార్మిక నాయకుడిగా పేద ప్రజలకు నిరంతరం సేవలందించిన గొప్ప మహా నాయకుడు అని అన్నారు.




## నాచారం ట్రస్ట్ కార్స్ ఆధ్వర్యంలో శనివారం, ఆదివారం ఆఫర్ మేళా

### ట్రస్ట్ కార్స్ నిర్వాహకులు రోషన్

నాచారం (వాయిస్ టుడే ):ప్రతీ పేద వారి ఇంటికి కార్ ఉండాలి ప్రతీ పేదవారు కార్ లో తిరగలానే ద్యేయంతో గత ఐదేళ్లుగా ట్రస్ట్ కార్స్ ను నిర్వహిస్తున్నామని నాచారంలోని ట్రస్ట్ కార్స్ యజమాని రోషన్ తెలిపారు. నాచారంలోని ట్రస్ట్ కార్స్ లో సెకండ్ హ్యాండ్ కార్ మేళా శనివారం, అది వారం నిర్వహింస్తున్నారు. ఈ సందర్భంగా రోషన్ మాట్లాడుతూ మీ ఫ్యామిలీతో బయటకి వెళ్లేందుకు తక్కువ ధరలో సౌకర్యవంతమైన కార్ కావాలంటే వెంటనే నాచారంలోని ట్రస్ట్ కార్స్ ను సంప్రదించాలని సూచించారు. తక్కువ ధరలో సెకండ్ హ్యాండ్ కార్లను డైరెక్ట్ కస్టమర్ టూ కస్టమర్ డీల్ కుదుర్చుతున్నామని తెలిపారు. కేవలం 25 వేల రూపాయలు డౌన్ పేమెంట్ తోనే కార్ ను కస్టమర్ కి ఇవ్వడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఎంతోమంది కస్టమర్లు నేడు కార్ మేళాలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఇంట్లో కార్ ఉండాలి.ఇంటింటికి ట్రస్ట్ కార్ ఉండాలనే కాన్సెప్ట్ తో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు చలికాలంలో బైక్ ల మీద చిన్న పిల్లలను తీసుకెళ్లకుండా ట్రస్ట్ కార్స్ లో కార్ ని కొనుక్కొని సంతోషంగా వెళ్లాలని సూచించారు. దాదాపు 150 నుంచి 200 కార్ల వరకు కార్ మేళాలో పెట్టడం జరిగిందన్నారు.డిసెంబర్ డిసెంబర్ 31 వరకు ఆఫర్ మేళా నిర్వహిస్తున్నట్లు రోషన్ తెలిపారు.



## ఖాజా గరీబ్ అన్నవాస్ దర్గాలో ప్రార్థనలు చేసిన నాయకులు..

హైదరాబాద్ 28 డిసెంబర్( వాయిస్ టుడే) : అల్లాపూర్ లో ఉన్న ఖాజా గరీబ్ నవాజ్ దర్గాలో 38 వ ఊర్స్ షరీఫ్. ప్రతి సంవత్సరం వేళల సంఖ్యలో ప్రజలు పాల్గొని ప్రార్థనలు చేయడం జరుగుతుందన్నారు.. చెట్టి షరీఫ్. లో వచ్చే ప్రజలకి. 8 కుంటాల బియ్యం వడ్డించి 3 రోజులు అన్న దాన కార్యక్రమం నిర్వహిస్తారని తెలిప్యారు.. ముఖ్య అతిథులుగా పాల్గొన్న.. కూకట్పల్లి ఇంచార్జి ఎమ్మెల్యే బండి రమేష్.. సర్వే సత్యనారాయణ దర్గాపై చదర్ సమర్పించి ప్రార్థనలు చేశారు.. మేడ్చల్ మైనార్టీ ప్రెసిడెంట్ గౌస్.. బోరబండ కార్పొరేటర్ బాబా ఫసిఉద్దీన్ సతీమణి హబీబ సుల్తానా. ఏఎంసీ డైరెక్టర్ మొహమ్మద్ జమీర్.. బర్కత్ అలీ మమ్మద్ ఇర్ఫాన్.. మన్సూర్

మొయిజ్....ఖాజా గారిబన్ నవాజ్ దర్గాహ్ కమిటీ అధ్యక్షులుకార్యక్రంలో దర్గాహ్ కమిటీ ప్రెసిడెంట్ మొయిను పటేల్. మరియు అడ్వైసర్ షరీఫ్..రహీమ్ ... జెనరల్ సెక్రటరీ అయూబ్. వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ లి హుస్సేన్..మహమ్మద్ ముస్తఫా...ఎకబల్.హుస్సేని.. జమీర్ షా ఖాద్రి.తెహసీన్..మజీద్.. అఫ్రోజ్..ఇతరులు పాల్గున్నారు.



## ఘనంగా ఉదయ అక్షరం రిపోర్టర్ జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్ డిసెంబర్28(వాయిస్ టుడే): ఉదయ అక్షరం కుత్బుల్లాపూర్ సీనియర్ జర్నలిస్ట్ రాగాల ఆనంద్ జన్మదిన వేడుకలు నల్ల గుట్ట లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం ప్రాంగణం లో అంగ రంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తన తోటి విలేకర్ సమక్షంలో శాలువ కప్పి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ నాకు ప్రత్యేకంగా పరోక్షంగా సోషల్ మీడియా తరపున శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
సోమవారం 29 డిసెంబరు 2025




## విశ్వబ్రాహ్మణ సంఘం వారి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన బిఆర్ఎస్ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 28(వాయిస్ టుడే): ఎమ్మెల్యే కె.పై.వివేకానంద తన నివాస కార్యాలయం వద్ద జగద్గిరిగుట్ట విశ్వబ్రాహ్మణ సంఘం వారి నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ కమిటీ ముఖ్య సలహాదారులు బిక్షపతి చారి, చైర్మన్ హనుమంత్, చారి వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు చారి, ప్రధాన కార్యదర్శి మనోహర్ చారి, ఉపాధ్యక్షులు తిరుపతి చారి, శ్రీశైలం చారి, శ్రీనివాస్ చారి, కోశాధికారి రమేష్ చారి, జాయింట్ క్యాషియర్, వేణుగోపాల్ చారి, జాయింట్ సెక్రెటరీ సదానందం చారి రమణ చారి కార్యనిర్వహక సభ్యులు శివ రాములు చారి, కార్యదర్శులు మధు చారి, భరత్ చారి, రామ చారి శ్రీనివాస్ చారి మధుసూదన్ చారి, ఆలయ పంతులు మహేందర్ చారి మరియు సంఘం సభ్యులు సలహాదారులు తదితరులు పాల్గొన్నారు.



## దుండిగల్ డబుల్ బెడ్ రూమ్‌లో బికేఆర్ ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 28(వాయిస్ టుడే) BKR ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ కాలనీ లో 18వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. సీఎంఆర్ హాస్పిటల్ వైద్య బృందంతో కలిసి జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడమే లక్ష్యమని ఆయన తెలిపారు. ముందస్తు ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతను వివరించిన ఆయన, ప్రజలు ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మెడికవర్ వైద్య బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ దుండిగల్ కావలి గణేష్ జె .మల్లేష్ యాదవ్ ముత్యం రెడ్డి ప్రేమ్ కుమార్ జి.విశ్వనాథ్ గౌడ్ మహేష్ పలువురు స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 28(వాయిస్ టుడే): బాచుపల్లి 2BHK వాసులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కుత్బుల్లాపూర్ మండలం విశ్వకర్మ సంఘం అధ్యక్షులు కాంగోజు బాల బ్రహ్మాచారి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు..ఆదేవింధంగా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని, తెలిపారు. ప్రతి తెల్ల కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు ప్రభుత్వ%శీ% ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ, ఏ ప్రభుత్వం చేయని పనిని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. కాలనీ సంక్షేమ అభివృద్ధి లో తాను ఎల్లప్పుడు ముందు ఉంటానని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి,కోలన్ బల్ రెడ్డి, ఎర్రోళ విష్ణు పోచంపల్లి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నేత ఎండీ చున్ను పాషా ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

### ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



కూకట్‌పల్లి, డిసెంబర్ 28(వాయిస్ టుడే) జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో మూసాపేట్ ఆంజనేయనగర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ చున్ను పాషా ఆధ్వర్యంలో జరిగిన పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతు దేశంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన నాయకత్వం ఉందని, అంతకు మించిన కార్యకర్తల బలం కూడా ఉందన్నారు. ముఖ్యంగా పార్టీ 140 సుదీర్ఘ కాలం పాటు మనగలగడం మామూలు విషయం కాదని, ఇది చరిత్రలో అరుదైన ఘనత కాంగ్రెస్ పార్టీ కె దక్కుతుందని, ఇప్పటికీ దేశాన్ని ప్రభావితం చేయగలిగే స్థాయిలో ఉందన్నారు. అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మాజీ మంత్రి పి.జనార్దన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. కార్మిక నాయకుడిగా పీజేఆర్ ప్రస్థానం మొదలుపెట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి పలు శాఖల కు మంత్రిగా పనిచేసారని తెలిపారు. హైదరాబాద్ లో పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఘనత పీజేఆర్ దేఅన్నారు.

# ఆల్ ఇండియాఎరుకల హక్కుల పోరాట సమితి సమావేశం



హైదరాబాద్, డిసెంబర్ 28: నగరం లోని సూర్య లోక్ కంప్లెక్స్ లో ఆదివారం ఎరుకల హక్కుల పోరాట సమితి జనరల్ బాడీ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా జాతీయ అధ్యక్షులు వలిగి ప్రభాకర్ ఎరుకల పాల్గొన్నారు. దేవరయ సాయిలు రాష్ట్ర అధ్యక్షులు, మానుపాటి కృష్ణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మానుపాటి రవి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా రాష్ట్ర పూర్తి కమిటీని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. కమిటీ ప్రతినిధులు ఎరుకల సమాజం కోసం, ఎరుకల హక్కుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో సంఘాన్ని బలోపేతం చేసి ఎరుకల ప్రజలకు సామాజిక, ఆర్థిక, రాజకీయంగా, ఎరుకల ప్రజలు ఎదగటానికి కృషి చేయాలని జాతీయ అధ్యక్షులు వలిగి ప్రభాకర్ ఎరుకల సూచించారు . ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు దేవరయ సాయిలు మాట్లాడుతూ ఎరుకల ప్రజలకు ప్రభుత్వం ప్రత్యేక స్కీములు ప్రవేశపెట్టాలని గత ప్రభుత్వం ఎరుకల వారికి ఉన్నటువంటి స్కీములను ఎత్తివేయడం జరిగింది ఎరుకల ప్రజల చైతన్యం కోసం ఎరుకల హక్కుల పోరాట సమితి నిరంతరం పనిచేస్తుందని పేర్కొన్నారు. మానుపాటి కృష్ణయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎరుకల ప్రజల చైతన్యం కోసం ఎరుకల హక్కుల కోసం ఎరుకల హక్కుల పోరాట సమితి పనిచేస్తుందని అలాగే ప్రభుత్వం ఎరుకల వారికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎరుకల అభివృద్ధి కోసం ఏకలవ్య కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానుపాటి రవి మాట్లాడుతూ ఎరుకల ప్రజల కోసం ప్రభుత్వం వెంటనే ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎరుకల విద్యార్థులకు స్కాలర్షిప్లు పెంచాలని ఏకలవ్య కార్పొరేషన్ ద్వారానే ఎరుకలలకు అభివృద్ధి జరుగుతుందని ఎరుకలకు పది లక్షల వరకు బ్యాంకుల పోచకత్తు లేకుండా రుణాలు మంజూరు చేయాలని గతంలో ఉన్నటువంటి స్కీములను పునరుద్ధరించి ఎరుకల అభివృద్ధి కోసం ప్రభుత్వం పనిచేయాలని అలాగే ఎరుకల ఎరుకల విద్యార్థులకు విదేశీ విద్యా గురించి అవగాహన కల్పించి వారితో ప్రత్యేక శిక్షణ తరగతులు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని రాజకీయ రంగాలలో ఎరుకల ప్రజలకు చాలా అన్యాయం జరుగుతుంది ప్రభుత్వం మైదాన ప్రాంత ఎరుకల సామాజిక వర్గానికి రిజర్వేషన్ అందే విధంగా రిజర్వేషన్ల తీసుకువచ్చి మైదాన ప్రాంతానికి సీట్లు కేటాయించాలని సందర్భంగా తెలియజేశారు. గ్రామపంచాయతీ ఎలక్షన్లో ఎరుకల ప్రజలకు చాలా అన్యాయం జరిగిందని ఇకనైనా ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాలలో ఎరుకల ప్రజల జనాభా ఉన్న ప్రదేశాలలో రిజర్వేషన్ కల్పించి రాజకీయ అభివృద్ధి కోసం ప్రభుత్వం పాలుపంచుకోవాలని కోరారు ఎరుకల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు వలిగి ప్రభాకర్ మార్గదర్శకంలో కమిటీ పూర్తిగా పనిచేస్తుందని కమిటీకి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తామని పేర్కొన్నారు .జాతీయ అధ్యక్షులు వలిగి ప్రభాకర్, దేవరాయ సాయిలు మానుపాటి కృష్ణ మానుపాటి రవి దాసరి కిషన్ ఎరుకల నూతన కమిటీని పేర్కొనడం జరిగింది ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వోల్గుమన్ బలరాం వజ్జగిరి అంజయ్య వెలుగు వెంకట్ బిజిలి శ్రీనివాస్ రుద్రాక్ష భాస్కర్ మానుపాటి బుచ్చయ్య బిజిలి శ్రీనివాస్ బిజిలి శ్యామ్ బిజిలి దేవేందర్ కట్ట రాజు అంగడి ధనుంజయ్ సునీత్ రాజేశం ఉమ్మడి వరంగల్ ఉమ్మడి నల్గొండ ఉమ్మడి మహబూబ్నగర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల నుండి మరికొంతమందిని నియమించడం జరిగినది నియమించిన కమిటీ జాతీయ కమిటీ సభ్యులకు రాష్ట్ర కమిటీ సభ్యులకు జిల్లా కమిటీ మండల కమిటీ సభ్యులకు సభ్యులకు ఎరుకల నాయకులకు కుర్రు ప్రజలకు మహిళా నాయకులకు ధన్యవాదాలు జై భీ%శీ%లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఎరుకల ఉద్యోగుల సమాఖ్య జాతీయ అధ్యక్షులు దాసరి కిషన్ ఎరుకల ఎరుకల మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు బొలుగుల భాగ్య ప్రధాన కార్యదర్శి రజిత ఎరుకల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూతాడి నరసింహా ఎరుకల నాయకులు మహిళలు పాల్గొన్నారు.

### ప్రణీత్ ప్రణవ్ ఫ్లోరా అపార్ట్మెంట్ కమిటీ సభ్యుల వినతి మేరకు

## బహదూర్‌పల్లి క్రాస్ రోడ్ నుంచి ఐటీ కారిడార్‌కు నూతన బస్సు సేవలకు శ్రీకారం



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 28(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రణీత్ ప్రణవ్ ఫ్లోరా అపార్ట్మెంట్ కమిటీ సభ్యుల వినతి మేరకు అధికారులు సందర్శించి సమస్యలను తెలుసుకున్న మియాపూర్ డిపో డి. ఎం వి వెంకటేశం మరియు డిప్యూటీ ఆర్ ఎం అపర్ణ కళ్యాణి నిత్యం వృత్తి రీత్యా వేవ్ రాక్ (గచ్చిబౌలి), మైండ్ స్పేస్, జేఎన్టీయూ, ప్రగతి నగర్ ప్రాంతాలకు ప్రయాణించే ఉద్యోగులు, ప్రయాణికుల సౌకర్యార్థం బహదూర్‌పల్లి క్రాస్ రోడ్స్ నుంచి ప్రణీత్ ప్రణవ్ ఫ్లోరా అపార్ట్మెంట్ల మార్గంగా రెండు నూతన బస్సు సర్వీసులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బస్సు సేవలు ఉదయం 8:15 గంటలకు మరియు 9:15 గంటలకు బహదూర్‌పల్లి క్రాస్ రోడ్స్ నుంచి ప్రయాణం మొదలు అయ్యి అలాగే రిటర్న్ జర్నీగా వేవ్ రాక్ నుంచి సాయంత్రం 4:00 గంటలకు మరియు 5:00 గంటలకు బస్సులు తిరిగి మల్ల మొదలు పెట్టిన వద్దకే ప్రయాణిస్తాయి. ఈ నూతన సేవల ద్వారా ఐటీ కారిడార్ ప్రాంతాలకు సులభమైన, సమయపాలనతో కూడిన ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి వస్తుంది. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రారంభించిన ఈ సేవలను ప్రయాణికులు అందరూ సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని ప్రణీత్ ప్రణవ్ ఫ్లోరా అపార్ట్మెంట్ కమిటీ సభ్యుల వినతి మేరకు నిర్వాహకులు కోరుతున్నారు.

## తెల్లపూర్ లో బిరప్ప కామరాతి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- హైదరాబాద్ లోని తెల్లపూర్ లో బిరప్ప కామరాతి కల్యాణ మహోత్సవం అంగరంగవైభోపేతంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ట్రస్ట్ చైర్మన్ ఎగ్గే మల్లేశం,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ,కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బీర్ల అయిలయ్య తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు క్యామ మల్లేశం,ఎంపీ రఘునందన్ రావు,పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ మహోత్సవం నిర్వాహకులు గొంగడి,శాలువా తో ప్రముఖలను సన్మానించారు.



## భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్బవ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 28: భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్బవ దినోత్సవ సందర్భంగా నేడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 279 డివిజన్ రోడమేస్త్రి నగర్ శ్రీరాం నగర్ బస్టాప్ లో శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కొలన్ హన్మంత్ రెడ్డి ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ.... ప్రపంచంలోనే అత్యంత పురాతన పార్టీ కాంగ్రెస్ అని, అనేక మంది మహనీయుల సంకల్పంతో ఏర్పడిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో, దేశ నిర్మాణంలో పార్టీ పాత్ర ఎనలేనిదని అన్నారు.

జాతీయ ఉపాధి హామీ చట్టం పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించాలి అని కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతున్నారు. అధికారం ఉంది కదా అని కేంద్ర ప్రభుత్వం దుర్మార్గమైన నిర్ణయం తీసుకుంది. ప్రతి భారతీయుని గౌరవం దెబ్బ తీసేలా తీసుకున్న నిర్ణయాన్ని కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలి. అట్టడుగు పేద ప్రజలు కరువు కాటకాల్లో ఉన్నపుడు కాంగ్రెస్ తీసుకున్న గొప్ప పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం కంకణం కట్టుకుంది.

నేషనల్ హెరాల్డ్ కేసులో కేంద్ర ప్రభుత్వం సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై అక్రమంగా కేసులు బనాయిస్తోంది. ప్రజావ్యతిరేక విధానాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి కేంద్రం కుట్రలకు పాల్పడుతుంది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, సిద్దనోల్ల సంజీవరెడ్డి, పందరి రావు, ఎండి. లయక్, అరుణ్ ,అజయ్, గఫ్ఫార్, మహేష్, లక్ష్మీ, కామేష్, రహీమ్, అహ్మద్, విశాల్, రమేష్ , శశికళ, సరస్వతి , రాణి, రమేష్, రామచందర్, నరసింహ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహము ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం





హైదరాబాద్: డిసెంబర్ 28 (వాయిస్ టూడే) : హైదరాబాద్ కాచిగూడ లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది.మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహము మరియు బద్రివిశాల్ పిత్తి ట్రస్ట్, అగర్వాల్ సేవదళ్, శ్రీ భగవాన్ మహవీర్ వికలాంగ్ సహాయత సమితి సంయుక్త అధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. రక్త పరీక్షలు మధుమేహం ఈసీజీ గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించారు. అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ఆరోగ్యంగా ఉండడానికి డాక్టర్లు అనేక సలహాలు ఇచ్చారు. ఉచిత కంటి పరీక్షల నిర్వహించి కంటి అద్దాలు మరియు రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సమాజంలోని పేద ,మధ్యతరగతి ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్టుగా నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో లయన్స్ క్లబ్ సాధురామ్ కంటి ఆసుపత్రి, కీమ్స్ సన్షైన్ ఆసుపత్రి బేగంపేట, ఎస్. ఎన్.ఆర్.దంత ఆసుపత్రి మరియు బజాజ్ ఫిజియోథెరపీ వైద్య బృందం పాల్గోని ఉచిత వైద్యసేవలు అందించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు విద్యార్థి గృహం ట్రస్ట్ వ్యవస్థాపక కుటుంబసభ్యులు దాదువాయి రాఘవేందర్, దాదువాయి రాధాకృష్ణ, ఆకుల పాండురంగారావు, మంద సూర్య ప్రకాష్, డాక్టర్ రామచందర్, డాక్టర్ పిల్లి అనురాధ, బొజ్జం సాయిబాబా మరియు బద్రి విశాల్,బద్రివిశాల్ పిత్తి ట్రస్ట్, అగర్వాల్ సేవదళ్ సంస్థ సభ్యులు ప్రదీప్ అగర్వాల్ సుదీర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు





# వలిగొండ నుంచి కాటేపల్లి వరకు 49.50 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన రహదారి ప్రజలకు ఎంతో ఉపయోగం

**- రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో (వాయిస్ టుడే ప్రతినిధి ):- యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో వలిగొండ నుంచి కాటేపల్లి వరకు ?49.50 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన రహదారిని ప్రారంభించడం జరిగింది. అంతకు ముందు వలిగొండ మండలం సుంకిశాలలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగాలుగా రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈ రహదారి ద్వారా ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు అవసరమైన మౌలిక వసతులను బలోపేతం చేయడమే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆ దిశగా ఈ రహదారి కీలక పాత్ర పోషించనుందన్నారు.నాణ్యమైన రహదారులు %-% సమగ్ర అభివృద్ధి అనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందన్నారు. ప్రతి గ్రామం అభివృద్ధితోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమన్న నమ్మకంతో ముందుకు సాగుతున్నామన్నారు.



## కార్మిక నాయకుడిగా పేదల పక్షపాతిగా జనార్దన్ రెడ్డి ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచారు

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

కూకట్‌పల్లి, డిసెంబర్ 28(వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీ 140 ఏళ్ల సుదీర్ఘ ఘన చరిత్ర కలిగిన పార్టీ అని భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన పార్టీ, దేశ అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించిన పార్టీ కాంగ్రెస్ అని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం మాజీ మంత్రి సీఎల్పీ మాజీ నాయకుడు పి జనార్దన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో గాంధీ విగ్రహాలకు పీజేఆర్ చిత్రపటాలకు స్థానిక నాయకులతో కలిసి రమేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదలకు నాటి నుంచి నేటి వరకు సేవలు అందిస్తూ వారికి అండగా ఉంటుందన్నారు. మరోవైపు రాష్ట్రంలోనూ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేయక పాలన కొనసాగుతుంద న్నారు .కార్మిక నాయకుడిగా పేదల పక్షపాతిగా పి జనార్దన్ రెడ్డి ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించారన్నారు. ఆయన అడుగుజాడల్లో నడిచి పార్టీని ముందుకు తీసుకెళ్తామన్నారు. కెపిహెచ్బి కాలనీ ఒకటో రోడ్ లో ఉన్న గాంధీ విగ్రహం వద్ద రమేష్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ పిజెఆర్ అమర్ రహే అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు మరియు బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు మూసాపేట్ లో బీదవారికి దుప్పట్లు అందించారు.కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కూకట్పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షరాలు,డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు ,సేవ్ దళ్ నాయకులు మరియు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జీహెచ్ఎంసీ ఎన్నికలకు సిద్ధం కండి..త్వరలోనే పూర్తి స్థాయిలో జిల్లా కమిటీ ఏర్పాట్లు

**- మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- జీహెచ్ఎంసీ ఎన్నికలకు సిద్ధం కావాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ పిలుపు ఇచ్చారు. అతి త్వరలోనే పార్టీ జిల్లా కమిటీని పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయనున్నట్లుగా తెలిపారు. పార్టీలో మొదటి నుంచి పని చేస్తున్నవారికి పదవులలో ప్రత్యేక గుర్తింపును ఇవ్వనున్నట్లుగా చెప్పారు.ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్ లోని శ్రీ రస్తు ఫంక్షన్ హాల్ లో డివిజన్ అధ్యక్షులు ,కార్పొరేటర్లతో అత్యవసర సమావేశం జరిగింది.

ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి టీపీసీసీ పరిశీలకులుగా దుర్గం భాస్కర్ జిల్లా అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ విచ్చేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, చల్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి,

ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, ఉప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ ,రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు రఫిక్,కాప్రా డివిజన్ అధ్యక్షులు,నాగ శేషు, ఏ ఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కే శెట్టి ప్రసాద్, చెర్లపల్లి డివిజన్ అధ్యక్షులు సింగి రెడ్డి వెంకట్ రెడ్డి, మేర్పెట్ హెచ్బి కాలనీ అధ్యక్షులు పోలేపాక అంజయ్య,మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు,కప్పరా సాయి కిరణ్ గౌడ్, నాచారం డివిజన్ అధ్యక్షులు బండారి శ్రీకాంత్ గౌడ్, చిలకనగర్ డివిజన్ అధ్యక్షులు రాజేష్ ముదిరాజ్ , హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు జి విజయ్ కుమార్ గారు, పాల్గొన్నారు

# కార్మిక లోకానికి దేవుడు, పేదల పక్షపాతి, మహానాయకుడు మాజీ సిఎల్పీ నేత పీజేఆర్

**పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



కూకట్‌పల్లి, డిసెంబర్ 28(వాయిస్ టుడే) కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం మరియు మాజీ సీఎల్పీ నేత, స్వర్గీయ పీజేఆర్ వర్ధంతి పురస్కరించుకుని డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, తమ్మినేని ప్రవీణ్ కుమార్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ రోడ్ నెం 1 గాంధీ విగ్రహనికి పూలమాలలు వేసి జెండా ఎగురవేశారు. అనంతరం పీజేఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దేశంలో ప్రజలందరినీ ఐక్యం చేసి బ్రిటిష్ వారి నుంచి స్వాతంత్ర్యం తేవడంలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించింది. భవిష్యత్తు భారతం కాంగ్రెస్ పార్టీదే అని, పార్టీకి పునర్ వైభవం తీసుకువద్దామని ప్రతిజ్ఞ చేద్దాం అని అన్నారు. దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రపంచంలో ఒక బలమైన ఆర్థికపరిపుష్టి గల దేశంగా భారత్ ను తీర్చిదిదిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు చెప్పిందే చేస్తుందని అన్ని వర్గాల ప్రజలకు సమానమైన పాలనా కేవలం కాంగ్రెసుతోనే సాధ్యమని అన్నారు. బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సమానంగా, పార్టీలకు అతీతంగా సేవలందించిన మహానాయకుడు మాజీ సిఎల్పీ నేత పీజేఆర్. సుధీర్ఘకాలంగా పార్టీలకతీతంగా ప్రజలే తన బలం బలగం అంటూ నగరంలో అతిపెద్ద నియోజకవర్గానికీ సుమారు ఐదు సార్లు ప్రాతినిధ్యం వహించి అనేక బస్తీలు కాలనీలు ఏర్పాటు చేసిన మహా నాయకుడు పీజేఆర్ అన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో తనకెవరూ సాటి లేరని, ఏ పార్టీ అధికారంలో ఉన్న ప్రజలే తన బలంగా భావిస్తూ వారందరికీ కావాల్సిన నిధులు సరైన సమయంలో తీసుకువచ్చి అభివృద్ధికి అండగా ఉన్నారని, కార్మిక నాయకుడిగా మంచి గుర్తింపు పొందారని, దానికి తోడు తన రాజకీయ జీవితం ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రిగా సిఎల్పీ లీడర్ గా ప్రజలకోసం, తెలంగాణ అభివృద్ధి కోసం అసెంబ్లీ లో మాట్లాడి తెలంగాణ ప్రజల్లో బాగా ఆదరణ పొందిన వ్యక్తిగా నిలిచిపోయారని పీజేఆర్ సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరు పీజేఆర్ ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల దేశల్, సంజీవ్ రావు, గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, గంధం రాజు, సతీష్ గౌడ్, ప్రకాష్ ముదిరాజ్, కలికోట బాలరాజ్, కరుణాకర్ నాయుడు, పొన్నం రజిత, స్వరూప గౌడ్, రేష్మా, జ్యోతి, లక్ష్మి అరవింద, పీజేఆర్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు .

## పేదల ఆశజ్యోతి బడుగు బలహీన వర్గాల పెన్నిధి పీజేఆర్ వర్ధంతి వేడుకలు

**పీజేఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు**



కూకట్ పల్లి, డిసెంబర్ 28(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ డివిజన్ లో పీజేఆర్ వర్ధంతి సందర్భంగా నవ యువక యూత్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు తూము నర్సింగ్ రావు ఆధ్వర్యంలో పీజేఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నర్సింగ్ రావు మాట్లాడుతూ పీజేఆర్ పేదల ఆశజ్యోతి బడుగు బలహీన వర్గాల పెన్నిధి అని, అనేక నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత పీజేఆర్ ది అని పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమం లో తూము ఎల్లారావు, ఉప్పు వేణు, తూము శ్రీనివాస్, సక్కురు బాబురావు, భాశెట్టి ప్రభాకర్, తూము నిఖిల్, తూము శశాంక్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన హన్మాపూర్ సర్పంచ్‌ను సన్మానం చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి మండలం హన్మాపూర్ గ్రామ సర్పంచ్ గా టిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచి కాంగ్రెస్ పార్టీ లో చేరిన కృష్ణ ను రాష్ట్ర మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారికి పార్టీ లో చేరిన సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు. హన్మాపూర్ గ్రామా అభివృద్ధి కి కృషి చేస్తా అని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.ం



## చలికాలం సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేసిన నవోదయ సోషల్ ఆర్గనైజేషన్ సొసైటీ రూపస్ పాస్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి పట్టణంలో చలికాలం సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేసిన నవోదయ సోషల్ ఆర్గనైజేషన్ సొసైటీ రూపస్ పాస్టర్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో కటికొల్ల గల్లి, హౌసింగ్ బోర్డ్, శివానగర్, హనుమాన్ వాడ,ఈ ప్రాంతాల్లో ఉన్న నిరుపేదలకు స్వయంగా వాళ్ళ ఇంటికి వెల్లి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం భద్రాచలం జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ నిరుపేదల సేవకు మానవతావాదులు ముందుకు రావాలి, నిరుపేదలకు మానవతావాదులు ముందుకు వచ్చి అనాధలకు, అనాధ పిల్లలకు,నిరుపేదలకు, వృద్ధులకు,సేవ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నరసింహారావు, రాచమల్ల రమేష్ ,బాలేశ్వర్ సార్, పాల్గొనడం జరిగింది.



## ఘనంగా ఖాజా గరిబన్ నవాజ్ దర్గాహ్‌లోని మీనా బజార్

బోరబండ. 28 డిసెంబర్ (వాయిస్ టుడే): అల్లాపూర్‌లో ఖాజా గరిబన్ నవాజ్ దర్గాహ్ లోని మీనా బజార్ కార్యక్రమం చాలా ఘనంగా నిర్వహించి భారీ ఎత్తున ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు..ఆదివారం రోజున దర్గాలోని ప్రార్థనలు నిర్వహించిన మాజీ డిప్యూటీ మేయర్ బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్.. మరియు మెహమ్మద్ సామీ ఉద్దీన్.. మత పెద్దలు.. దర్గా కమిటీ సభ్యులు అధ్యక్షులు మొయిను పటేల్.మరియు అడ్వైసర్ షరీఫ్..రహీమ్ ... జెనరల్ సెక్రటరీ అయూబ్. వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ లి హుస్సేన్..మహమ్మద్ ముస్తఫా...ఎకబల్.హుస్సేని, జమీర్‌షా ఖాద్రి.తెహసీన్..మజీద్.. అఫ్రోజ్ పాల్గున్నారు..



## సోను విలేజ్లో అయ్యప్ప స్వామి పడిపూజ

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) డిసెంబర్ 28 : మండల కేంద్రమైన సోను లో కన్య స్వామి శేఖర్ సన్నిధానమైన సోను లో అయ్యప్ప పడిపూజ ఆదివారం ఘనంగా నిర్వహించారు నరసయ్య గురుస్వామి రాము అయ్యప్ప స్వామి విగ్రహానికి పాలు నెయ్యి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు స్వామియే శరణమయ్యప్ప శరణమంటూ స్వాములు భక్తి గీతాలను ఆలపించారు ఈ పడిపూజ కార్యక్రమానికి మండల కేంద్రమైన సోను పాటు ఆయా గ్రామాల నుండి అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అనంతరం మహా పడిపూజ కార్యక్రమానికి వచ్చిన స్వాములందరికీ భిక్షను ఏర్పాటు చేశారు ఈ పడిపూజలో స్వాములు భీమేశ్వర స్వామి రాజ స్వామి గంగయ్య స్వామి శేఖర్ స్వామి రాజేశ్వర స్వామి నరేష్ డాక్టర్ చిన్న శీను సతీష్ జితేష్ రాము తో పాటు గురు స్వాములు అయ్యప్ప స్వాములు మాత స్వాములు పాల్గొన్నారు



## మాజీ ఉప సర్పంచ్ రాము దుప్పట్ల పంపిణీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) డిసెంబర్ 28: సోన్ మండల కేంద్రంలో దుప్పట్లు పంపిణీ చేసిన మాజీ ఉపసర్పంచ్ దొడ్ల రాము పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో స్వాములు నరసయ్య గురు స్వామి రామస్వామి శీను స్వామి పోశెట్టి స్వామి గుడి పూజారి శివ పంతులు పాల్గొన్నారు



## బిఆర్ఎస్‌కు భారీ షాక్

వేములవాడ, వాయిస్ టుడే న్యూస్ డిసెంబర్ 28 : రాజన్న సిరిసిల్ల జిల్లా భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ మండలాధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో చెక్కపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సర్పంచ్ గా పోటీ చేసిన గీస ఎల్లయ్య యాదవ్, టిఆర్ఎస్ పార్టీ విడిచి బిజెపి పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గోపి, రూరల్ మండలం ఇన్చార్జ్ జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం, బిజెపి సీనియర్ నాయకులు గోపు బాలరాజు హాజరై ఎల్లయ్యకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎదురుగట్ల సర్పంచ్ కటారి సంధ్య తిరుపతి అచ్చన్నపేట ఉపసర్పంచ్ దానే తిరుపతి చెక్కపల్లి ప్రధాన కార్యదర్శి తోట శేఖర్ వనపర్తి పరశురాం ఉపాధ్యక్షు లింగంపల్లి కుంటయ్య చెక్కపల్లి గ్రామ బూత్ అధ్యక్షులు చొప్పరి కరుణాకర్ కొండవీణ ప్రశాంత్ సీనియర్ నాయకులు మల్యాల రాజు గౌడ్ అడ్డిక సంతోష్ రెడ్డి సంటి మహేష్ మోగులోజి సత్యం అన్నం నరసయ్య రేగుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నాగరాజు కుటుంబానికి రెండు లక్షలు రూపాయలు ఆర్థిక సాయం

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

మాడుగులపల్లి/డిసెంబర్ 28 (వాయిస్ టుడే): మాడుగులపల్లి గ్రామానికి చెందిన కొండ నాగరాజు శనివారం రోడ్డు ప్రమాదంలో శనివారం మృతి చెందడం జరిగింది. ఈ విషయం మేరకు స్థానిక సర్పంచ్ ఆరూరి నరేష్, తదితర సీనియర్ నాయకుల ద్వారా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలియజేయడంతో వెంటనే స్పందించి వారి స్వగృహనకు చేరుకొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తదనంతరం పిల్లల భవిష్యత్ చదువుల కొరకు రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మాడ్గులపల్లి సర్పంచ్ అర్రూరి నరేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి మాజీ జడ్పిటిసి పుల్లెంల సైదులు, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న ,పుల్లెంల నర్సింహ కట్ట సిద్దార్థ రెడ్డి, సంపత్ ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ సేవాదళ్ 102వ ఆవిర్భావ దినోత్సవం

## గాంధీభవన్ నుంచి సెక్రటేరియట్ వరకు భారీ ర్యాలీ

హైదరాబాద్, డిసెంబర్ ౹వాయిస్ టుడే : అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ 102వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో గాంధీభవన్ నుంచి సెక్రటేరియట్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిద్దెల జితేందర్ మాట్లాడుతూ, 102 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన కాంగ్రెస్ సేవాదళ్ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. 1923లో స్థాపితమైన కాంగ్రెస్ సేవాదళ్‌కు స్వతంత్ర భారత తొలి ప్రధాని పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ తొలి అధ్యక్షుడిగా వ్యవహరించడం గర్వకారణమని అన్నారు.

స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ సేవాదళ్ ఒక సాధారణ విభాగం కాదని, లాఠీచార్జీలు, కారాగార జీవితం, త్యాగాలతో దేశానికి అంకితమైన పోరాట దళంగా నిలిచిందని గుర్తు చేశారు. గాంధీ చూపిన అహింసా మార్గం, నెహ్రూ ప్రతిపాదించిన లౌకిక దృక్పథం, రాజ్యాంగ విలువల పరిరక్షణే సేవాదళ్ మూల సిద్ధాంతాలుగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. 102వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ ర్యాలీ ద్వారా ప్రజాస్వామ్య పరిరక్షణ, లౌకికత్వం, రాజ్యాంగ విలువల కోసం కాంగ్రెస్ సేవాదళ్ ఎప్పుడూ ముందువరుసలో ఉంటుందన్న స్పష్టమైన సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లామని తెలిపారు.

సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం, దేశాన్ని ఆధునిక దిశగా నడిపించిన ఆయన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఐటీ విప్లవం, పంచాయతీ రాజ్ బలోపేతం, యువతకు అవకాశాల కల్పన వంటి సంస్కరణలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని అన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల నిరుద్యోగం పెరుగుతోందని, నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జితేందర్ విమర్శించారు. ఈ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీతో పాటు కాంగ్రెస్ సేవాదళ్ ప్రజల తరఫున నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడమే సేవాదళ్ ప్రధాన లక్ష్యమని, యువత, మహిళలను పెద్ద సంఖ్యలో సేవాదళ్‌లోకి తీసుకువచ్చి "ప్రజాసేవే రాజకీయము" అన్న భావనను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. ప్రతి సేవాదళ్ కార్యకర్త క్రమశిక్షణ, త్యాగం, సేవాభావంతో పనిచేసి కాంగ్రెస్ జెండాను ప్రజల మధ్య గర్వంగా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు సహా జిల్లాల వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుద్ధ,జైన తరహా నమూనాలు ఉన్న పురాతన రాతి విగ్రహం లభ్యం

### వేణుగోపాలస్వామి ఆలయానికి తరలింపు



వేములవాడ, వాయిస్ టుడే న్యూస్‌బీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 28: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రధాన రహదారి లో పురాతన బుద్ధుడి, జైన తరహా నమూనాలు ఉన్న రాతి విగ్రహం బయటపడింది. వేణు గోపాల స్వామి ఆలయానికి సమీపంలో రహ దారి విస్తరణలో భాగంగా రోడ్డు కు ఇరువైపులా మురుగు కాలువ ల నిర్మాణాల లో భాగంగా తవ్వకాలు జరుపుతుండగా పురాతన రాతి విగ్రహం బయటపడింది. విగ్రహానికి ఐదు వైపులా బుద్ధుడి, జైన తరహాలో నమూనాలు ఉన్నాయి. విగ్రహాన్ని చూసేందుకు పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు. అధికారులు చేరుకొని బయటపడిన రాతి విగ్రహాన్ని పక్కనే ఉన్న వేణుగోపాలస్వామి ఆలయానికి తరలించారు.

## రాజన్న ఆలయం విస్తరణ పనులు వేగవంతం చేయాలి: ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్



వేములవాడ, వాయిస్ టుడే న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 28: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్త రణ పనులు మరింత వేగవంతం గా చేప ట్టాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ అధికా రులను ఆదేశించారు. ఆదివారం సాయ ంత్రం ఆయన తన క్యాంప్ కార్యాలయంలో రాజన్న ఆలయం విస్తరణ పనులపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు.వేములవాడ కు వచ్చే భక్తులకు ఎలాంటి లోటు పాట్లు కలగకుండా,దర్శన సౌకర్యాలు,మౌలిక వసతులు పకడ్బందీగా కల్పించాలని సూచించారు. ఆలయ విస్తరణ పనులు నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను కోరారు.

ఈ సమావేశంలో ఆర్కిటెక్ట్ శ్రీ సూర్యనారాయణ మూర్తి, ఐఐటీ ప్రొఫెసర్ శ్రీ సుబ్రహ్మణ్యం, స్ట్రక్చరల్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ అండ్ బీ, బీఎస్సీ ఎస్సీ అధికారులు రాము, ఈ నరసింహ చారి, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి సపతినాయగం వల్లి నాయకం, ఈఈ దుర్గాప్రసాద్, ఆలయ ఈవో రమాదేవి, ఆలయ ఈఈ రాజేష్, డీఈలు రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈఓ అశోక్ కుమార్, ఆలయ అర్చకులు చంద్రగిరి శరత్, మామిడిపల్లి శరత్‌తో పాటు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు



## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు పట్ల జిల్లా కాంగ్రెస్ నిరసన

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 28: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం,పాల్గొన్నారు. డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ,బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల పేర్లను మార్చడమే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పని గా పెట్టుకుంది. కేంద్రంలోని అప్పటి యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిరుపేదలకు ఉన్న ఊరిలోనే ఉపాధి కల్పించే ఉద్దేశంతో రూపొందించడం జరిగింది. ఈ పథకం ద్వారా కార్మికుల వలస జీవితాలు మెరుగుపడ్డాయి.

యూపీఏ చైర్మన్గా సోనియా గాంధీ గారు నిరుపేదల పక్షాన ఆలోచించి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రూపొందిస్తే మన్మోహన్ సింగ్ గారు ప్రధానమంత్రిగా ఉండి అమలులోకి తీసుకువచ్చారు. మహాత్మా గాంధీ అంటే మాకు ప్రేమ ఉంది అంటూనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గాడ్సే వారసత్వాన్ని కొనసాగిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు గాంధీ పేరు తొలగిస్తుంది. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల పేర్లు మారుస్తూ తదనంతరం పథకాలను నిర్వీర్యం చేసే ఆలోచన చేస్తుంది. బీజేపీ పార్టీ వైఖరిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నాము. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు యధావిధిగా ఉంచేలా తిరిగి పార్లమెంట్ ఉభయ సభల్లో సవరణ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాణాల అజయ్ కుమార్‌ను పరామర్శించిన ఎంపీ ఆర్ కృష్ణయ్య



హైదరాబాద్: డిసెంబర్ 28:(వాయిస్ టూ డే): ప్రమాదవశాత్తు గాయపడిన బీసీ జాతీయ కార్యదర్శి బాణాల అజయ్ కుమార్ ను హైదరాబాదులోని ఆయన నివాసంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఎంపీ ఆర్ కృష్ణయ్య కలిసి పరామర్శించారు. ప్రమాదవశాత్తు గాయపడిన అజయ్ కుమార్ త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బాణాల అజయ్ కుమార్ మాట్లాడుతూ.. బీసీల హక్కుల కోసం ఆర్.కృష్ణన్న నాయకత్వంలో బీసీల ఉద్యమం సుదీర్ఘ కాలంగా ఉదృతంగా జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి బాణాల అజయ్ కుమార్ తెలిపారు. స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు అయినా మన బీసీలకు అన్యాయం జరుగుతున్నందుకు రాబోయే తరాలకు బీసీల భవిష్యత్తు కోసం 50 సంవత్సరాలుగా పోరాడుతుంటే అన్ని రాజకీయపార్టీల ఎమ్మెల్యేలు అందరూ కలిసిరావాలని కోరారు. గ్రామ పంచాయతీ ఎలక్షన్లో బీసీలకు ప్రజలు పట్టం కట్టారని జరగబోయే ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎలక్షన్లో రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ పార్టీనీ కోరారు. బీజేపీ పార్టీలో ఉన్నటువంటి బండి సంజయ్ గాని రాజసింగ్ గాని బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడానికి మీ వంతు కృషి చేయాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి బీసీ అడ్వకేట్లు బార్ కౌన్సిల్ లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను బార్ కౌన్సిల్ మెంబర్లుగా అత్యధిక మెజారిటీతో గెలిపించి బీసీ ల సత్తా చాటాలని కోరారు. గత ప్రభుత్వము రిటైర్డ్ ఎంప్లాయిస్ ని త్రీ ఇయర్స్ ఎక్స్టెన్షన్ చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ చేయకుండా అన్యాయం చేశారని మూడు సంవత్సరాల నుంచి రిటైర్డ్ అయినటువంటి ఎంప్లాయిస్ కి ఈ ప్రభుత్వము వాళ్ళ బెనిఫిట్స్ ఎవ్వరికీ ఇవ్వట్లేదు వారిలో కొంతమంది రిటైర్డ్ అయిన ఎంప్లాయిస్ 50 మంది ఆత్మహత్య చేసుకున్నారనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎట్టి పరిస్థితుల్లో వెంబడే రిటైర్డ్ బెనిఫిట్స్ అందరికీ ఫండ్ రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు రేపు జరగబోయేటటువంటి ఈ ఉద్యమానికి టైగర్ ఆర్ కృష్ణన్న నాయకత్వంలోమరియు డాక్టర్ అరుణ్ బాబు సలహాల మేరకు విద్యార్థులు మేధావులు బి.సి. లు అందరం ఒక తాటికి వచ్చినట్లయితే మన రిజర్వేషన్లు సాధించుకొని రాబోయే తరాలకీ మంచి బంగారు బాట వేసిన వాళ్ళం అవుతాం అని అన్నారు.

# మార్చి 16, 17, 18 తేదీలలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహాసభలు

## ప్రకటించిన జూలకంటి రంగారెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 28: తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర 3వ మహాసభలు మార్చి 16 17 18 తేదీలలో కొత్తగూడెం పట్టణంలో జరపబోతున్నట్లు అఖిల భారత కిసాన్ సభ జాతీయ కమిటీ సభ్యులు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి ప్రకటించారు.ఆదివారం స్థానిక రామా టాకీస్ రోడ్డు డాక్టర్ భూపతి రావు గ్రౌండ్లో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఎలమంచిలి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ ఆహ్వాన సంఘ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బిజెపి దేశాన్ని లూటీ చేసిందని, 200 లక్షల కోట్ల అప్పు చేసిందని ఆయన అన్నారు.ఇప్పటికి దేశానికి అన్నం పెట్టే రైతన్నను దివాలా తీపించి రోడ్డున పడేసిందని ఆయన పేర్కొన్నారు. 20 20 సంవత్సరంలో మూడు నల్ల చట్టాలు తీసుకొచ్చి కార్పొరేట్ శక్తులకు వ్యవసాయాన్ని అప్పజెప్పాలని చూశారని దానికి వ్యతిరేకంగా అఖిల భారత కిసాన్ సభ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యమించింది అన్నారు. దీని ఫలితంగా తాత్కాలికంగా ఆ చట్టాలను రద్దు చేసినప్పటికీ నేడు దొడ్డిదారిన వాటిని అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు విత్తన చట్టం పేరుతో దేశీయ విత్తనాలకు రైతులకు నష్టం చేసే పద్ధతిలో కార్పొరేట్లకు అనుకూలంగా బిల్లును తీసుకొస్తున్నారని ఆరోపించారు.దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు.

వ్యవసాయ రక్షణ కొరకు ఉద్యమాలు నిర్మిస్తామని ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి సాగర్ పిలుపు నిచ్చారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రైతాంగాన్ని ఐక్యపరిచి ఉద్యమాలు నిర్మించి దేశంలో వ్యవసాయాన్ని రక్షిస్తామని రైతులకు భరోసా కల్పించే విధంగా ఉద్యమాలు రూపకల్పన చేస్తామని ఆయన అన్నారు. నేడు రైతు కేంద్రంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉంటున్నాయని, కార్పొరేట్లను ఈ రంగంలో చెప్పించడానికి ఈ విధమైనటువంటి విధానాలు రూపొందిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అన్ని రాష్ట్రాల్లో రైతాంగాన్ని సమీకరిస్తామని తెలిపారు. రాష్ట్రాలు కూడా కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. నేడు విద్యుత్ సవర్ణ చట్టం పేరుతో కొత్త విధానం తీసుకొచ్చి రైతాంగానికి పేదలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారని ఆయన తెలిపారు.గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి విబిజి రాంజీ పేరుతో కొత్త చట్టాన్ని తీసుకొచ్చి పేదల కు తీవ్ర నష్టాన్ని కోలుపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇది భారతదేశంలోని పేద ప్రజలకు భవిష్యత్తు లేకుండా చేసే ఈ విధానాలకు వ్యతిరేకంగా పేదలు కార్మికులు కర్షకులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. భవిష్యత్ భారతదేశం కోసం ఎటువంటి పోరాటానికైనా తెలంగాణ రైతు సంఘం పోరాడుతుందని ఆయన తెలిపారు. ఇటువంటి పరిణామాల నేపథ్యంలో తెలంగాణ రైతు సంఘం మూడవ రాష్ట్ర మహాసభలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరపటం సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు. మహాసభల జయప్రదానికి ప్రతి ఒక్కరూ సహకరించి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం 150 మందితో ఆహ్వాన సంగం కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ ఆహ్వాన సంఘానికి ఐలు రాష్ట్ర నాయకులు జలసూత్రం శివరాం ప్రసాద్ అధ్యక్షులుగా, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణను ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శిగా జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వంశీకృష్ణను ఆహ్వాన సంఘం కోశాధికారిగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు సిఐటియు అఖిలభారత కోశాధికారి ఎం సాయిబాబు రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్న నాగేశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు బొంతు రాంబాబు మూడు శోభన్ మాదినేని రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, కాంగ్రెస్ పార్టీ పీసీసీ సభ్యులు నాగ సీతారాములు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్,తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కొక్కిరపాటి పుల్లయ్య, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి,సిఐటియు జిల్లా నాయకులు నర్సారెడ్డి,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బాలరాజు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ వివిధ ప్రజాసంఘాల నాయకులు కొండపల్లి శ్రీధర్,కొండబోయిన వెంకటేశ్వర్లు, కున్సో ధర్మ,దొడ్డ లక్ష్మీనారాయణ, ఎస్కే నబి, కూరపాటి సమ్మయ్య,హరికృష్ణ, అభిమన్యు,నాగకృష్ణ,గడ్డం స్వామి, రాంబాబు,వీర్ల రమేష్, నిమ్మల ఎంకన్న, షెడ్డు సాంబశివరావు,చిరంజీవి, శ్రీనివాసరావు, గంగ చిలకమ్మా,డి లక్ష్మి, కిరణ్, నరేష్, బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



తొర్రూరు, డిసెంబర్ 28 వాయిస్ టుడే : పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ జెండాను పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ ఆవిష్కరించారు.

అనంతరం వారు మాట్లాడుతూ.. పరాయి పాలన బానిస సంకెళ్ల నుంచి దేశాన్ని విముక్తి చేసిన పార్టీ కాంగ్రెస్ అని,దేశ ప్రజల కోసం పుట్టిన పార్టీని కాపాడుకోవాలన్నారు.దేశ స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు ఎనలేనివన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన ఉపాధి హామీ పథకం వల్ల గ్రామీణ పేదలకు ఉపాధి లభించిందని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం తీసుకు వస్తున్న నూతన ఉపాధి హామీ పథకం పేదలకు నష్టం చేసేలా ఉందని విమర్శించారు.

పేదల కోసం నిలబడిన పార్టీ.. కాంగ్రెస్ మాత్రమేనని, ప్రజల సమస్యలపై కాంగ్రెస్ ఎప్పుడూ పోరాటం చేయడంలో ముందుంటోందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల కోసం ఆలోచించే పార్టీ కాంగ్రెస్ పార్టీయేనని తెలిపారు.కాంగ్రెస్ ఒక సిద్ధాంతమని, అది ఎప్పటికీ నశించదని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య,చాపల అనిత బాపురెడ్డి,గంజి విజయపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష,వివిధ గ్రామాల సర్పంచ్ లు బానోత్ శీను, బంగారు రమేష్, భానోత్ బిక్షపతి, నాయకులు గుండాల నరసయ్య, చిత్తలూరి శ్రీనివాస్,మంగళపల్లి రామచంద్రయ్య, గూడెల్లి రామచంద్రయ్య,దొంగరి శంకర్, రాజేష్ యాదవ్,ప్రవీణ్ యాదవ్, దేవేందర్ రాజు,జలీల్, వెలుగు మహేశ్వరి,నడిగడ్డ శ్రీనివాస్, ముద్దసాని సురేష్,కుషాల్, ఎనగందుల శీను, మనోహర్, అనిత, రాణి, ఉపేంద్ర,అరవింద్, భవాని,చిదిరాల రవి, రవీందర్, రాజు, నడిగడ్డ మధు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం లోని ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

## స్టేట్ టీచర్స్ యూనియన్(ఎస్ టి యు) రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 28: తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను మోస్తున్న వివిధ వర్గాల ఉపాధ్యాయులు, ఉద్యోగులు దీర్ఘకాలంగా పరిష్కారం కాని సమస్యలతో తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు అని వారి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దృష్టితో వెంటనే చర్యలు తీసుకోవాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్ టి యు) రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్ అన్నారు. ఆదివారం కొత్తగూడెం జిల్లా కేంద్రం లో ఎస్ టి యు కొత్తగూడెం జిల్లా శాఖ అధ్యక్షులు లాల్ మహ్మద్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశం లో ముఖ్య అతిథిగా రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రం లోని ఉపాధ్యాయ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ డి ఎ లను ప్రకటించి పెండింగ్ బిల్లులు వెంటనే క్లియర్ చేయాలి. అలాగే పీఆర్సీ అమలు బకాయిలు అంశంపై స్పష్టమైన నిర్ణయం తీసుకుని కాలపరిమితితో అమలు చేయాలని ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ అర్హత పరీక్ష రద్దు చేయాలి. అని డిమాండ్ చేశారు.

అనంతరం భద్రాద్రి జిల్లా అధ్యక్షులు ఎండి.లాల్ మహ్మద్ మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష ఉద్యోగులు ఉద్యోగ భద్రత లేకుండా, తక్కువ వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని వారికి ఉద్యోగ భద్రతతో పాటు ఆరోగ్య భద్రత కల్పించడానికి తగు చర్యలు తీసుకుంటూ సమ్మె కాలం వేతనం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 2025 వేసవి సెలవుల్లో ఎఫ్.ఎల్.ఎన్, ఎల్.ఐ.పి శిక్షణ తీసుకున్న ఉపాధ్యాయులకు ఇ.ఎల్. ఎస్ మంజూరు చేయాలి, పదోవ తరగతి పబ్లిక్ పరీక్షల షెడ్యూలును సవరించాలి, డిసెంబర్ 13, 14 తారీఖున పంచాయతీ ఎలక్షన్ లో పని చేసిన ఉపాధ్యాయుల కు సి.సి.సి.ఎల్ మంజూరు చేయాలి, భద్రాద్రి జిల్లాలో లో ఎస్.ఎస్.సి పేపర్ వాల్యువేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలి,

తదుపరి జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ మాట్లాడుతూ.. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పిస్తూ వారికి 010 హెడ్ ద్వారా వేతనం చెల్లించాలని ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేయాలని డీఎస్సీ 2008 ఉపాధ్యాయులకు 12 నెలల వేతనం మంజూరు కు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## 90 ఏళ్ల వయసులో ఉమ్రా యాత్రకు పయనం

ఝరాసంగం, డిసెంబర్ 28 (వాయిస్ టుడే): ఝరాసంగం మండల పరిధిలోని ఎలాగోయి గ్రామానికి చెందిన 90 ఏళ్ల వృద్ధ మహిళ ఉమ్రా యాత్రకు పయనమవడం విశేషం. గ్రామానికి చెందిన సాధాక్ అలీ తన వృద్ధ తల్లిని ఉమ్రా యాత్రకు తీసుకెళ్లగా, ఆయన సతీమణి కూడా తోడయ్యారు. ఉమ్రా యాత్రకు బయలుదేరుతున్న కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ యూనుస్, మొహ్మద్ అన్వార్, అబ్దుల్ ఖయ్యూమ్, అర్షద్, రియాజ్ పాటిల్, హాఫిజ్ నవాజ్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



## ఉచిత నట్టల మందును సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు, డిసెంబర్ 28 వాయిస్ టుడే : పశు సంవర్ధక శాఖ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెలు, మేకలు ఆరోగ్యంగా ఉండేందుకు ఉచితంగా పంపిణీ చేస్తున్న నట్టల మందును సద్వినియోగం చేసుకోవాలని మడిపల్లి సర్పంచ్ నలుగూరి రామలింగం కోరారు. మండలంలోని మడిపల్లి గ్రామంలో ఆదివారం గొర్రెలు,మేకలకు సరాపర చేసే నట్టల మందు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రామలింగం మాట్లాడుతూ మట్టల మందు వినియోగంతో పశువుల్లో ఉండే పురుగులు నివారించబడుతాయన్నారు.తద్వారా వాటి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు దిగబడులు కూడా పెరుగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సేవలను పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు బాల్నే అశోక్,చిర్ర బోయిన యాకన్న,పశుసంవర్ధక శాఖ ఎల్ఎస్ఏ విజయభాస్కర్, రాంప్రసాద్,వీఏ ఎల్లయ్య,గ్రామ యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## పులి సతీష్ తల్లిని పరామర్శించిన మాజీ పీఏసీఏస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్

తొర్రూరు, డిసెంబర్ 28 వాయిస్ టుడే : మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్టు పులి సతీష్ కుమార్ గారి తల్లి సారమ్మ గుండె సమస్యతో బాధపడుతు హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్లో గుండె ఆపరేషన్ చేయించుకుని చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ నిమ్స్ హాస్పిటల్ కు వెళ్లి వారిని పరామర్శించి, డాక్టర్లతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లను కోరారు.




## జహీరాబాద్‌లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం

ఝరాసంగం, వాయిస్ టుడే, (డిసెంబర్ 28): జహీరాబాద్ మండల కేంద్రంలోని సుభాష్ గంజ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సింహారెడ్డి, 1885 డిసెంబర్ 28న ముంబైలో అలన్ అక్టేవియన్ హ్యూమ్ కృషితో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని, తొలి అధ్యక్షుడు వోమేన్ చంద్రబెనర్జీ నాయకత్వంలో ప్రారంభమైన ఈ పార్టీ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. దేశ అభివృద్ధిలో కాంగ్రెస్ ముద్ర స్పష్టంగా కనిపిస్తోందని ఆయన తెలిపారు. ఎద్దుల బండి నుంచి ఎయిర్‌బస్ వరకు, నాటు వైద్యం నుంచి ఆరోగ్యశ్రీ వరకు, గుడిసెల నుంచి ఇందిరమ్మ ఇళ్ల వరకు మార్పు తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటూ కాంగ్రెస్ కారణంగానే సాధ్యమైందని నర్సింహారెడ్డి అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన సక్రమంగా సాగుతోందని, సంక్షేమ పథకాలు ప్రజల దరి చేరుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా రాయి నగర్ సొసైటీ వజ్రోత్సవాలు

గన్నవరం : గన్నవరం లోని ది. రాయినగర్ కో.ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ గన్నవరంలో 75వ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు,సొసైటీ స్థాపించి 75 సంవత్సరాలు నిండిన సందర్భంగా సంఘం ఈ నేల 28 ఆదివారం ఉదయం 10 గంటలకు టి జి వి ఎస్ గన్నవరం ఎంప్లాయిస్ కల్చరల్ అసోసియేషన్ హాల్ రాయ్ నగర్ కల్యాణ మండపం నందుసభ జరుగుతాయని సంఘ అధ్యక్షులు పెద్దువెంకటరత్నం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సొసైటీ స్థాపించి దాని పురోభివృద్ధికి విశేష కృషి చేసిన డాక్టర్ సి ఎల్ రాయుడు, కాట్రగడ్డ పెద్ద వెంకట్రా రాయుడు అని తెలిపారు. ఈ సందర్భంగా విగ్రహాల ఆవిష్కరణ అనంతరం సభ నిర్వహిస్తారని, కార్యదర్శి మన్నే సుందర్రావు సొసైటీ పాలకవర్గ సభ్యులు కాట్రగడ్డ రామచంద్ర జోషి,పెద్దు శివరామకృష్ణ, పెద్దు శ్రీకాంత్, మన్నే సత్యనారాయణ చౌదరి తెలిపారు. విగ్రహ దాతలు డాక్టర్ సి ఎల్ రాయుడు విగ్రహాన్ని మనవడు చిలకపాటి ప్రవీణ్, కామ్రేడ్ కాట్రగడ్డ పెద వెంకటరాయుడు విగ్రహాన్ని మనవడు యె లినేన శ్రీనివాసరావులు బహుకరించారు . డాక్టర్ సి ఎల్ రాయుడు విగ్రహావిష్కరణ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆవిష్కరిస్తారు, కాట్రగడ్డ పెద వెంకట్రా రాయుడు విగ్రహాన్ని మాజీ రాజ్యసభ సభ్యులు మరియు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి కంభంపాటి

రామమోహన్ రావు ఆవిష్కరిస్తారు. అతిథులుగా విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము,మాజీ శాసనసభ్యులు ముల్పూరి బాలకృష్ణారావు, ముసునూరి రత్నబోసు, దాసరి వెంకట బాలవర్ధన్ రావు,

సిపిఐ కృష్ణాజిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వెలగా నరసింహారావు, స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ పాలడుగు వెంకట రామ వరప్రసాద్ (నాని), విశాఖ కో ఆపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు, విశాలాంధ్ర పబ్లిక్ హౌస్ ఎడిటర్ గడ్డం కోటేశ్వరరావు, టీజీవిఎస్ గన్నవరం ఎంప్లాయిస్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు యేలినేని శ్రీనివాసరావు, పాల్గొటు న్నారు. 2025 సంవత్సరం అంతర్జాతీయ సహకార దినోత్సవం యు.ఎన్.ఒ ప్రకటించింది సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు పెద్దు వెంకటరత్నం సెక్రెటరీ మన్నే సుందరావు డైరెక్టర్ కాట్రగడ్డ రామచంద్ర జోషి తదితరులు పాల్గొన్నారు



## దేశంలో ఆర్థిక సంస్కరణలను అందించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ : ప్రణవ్

- దేశానికి స్వాతంత్ర్యం కోసం త్యాగధనులను అందించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ.

- 141 వ ఆవిర్భావ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో,శాలపల్లిలో జెండా ఎగురవేసిన పార్టీ ఇంచార్జి ప్రణవ్.

- సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రణవ్.

హుజురాబాద్ డిసెంబర్ 28 (వాయిస్ టుడే): దేశంలో అనేక సంస్కరణలను తీసుకొచ్చి,దేశానికి స్వాతంత్ర్యం కోసం,తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాకారాన్ని నిజం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో,మండల పరిధిలోని శాలపల్లిలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ క్రియాశీలకంగా పని చేసిందని,అదే స్పూర్తితో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి హయంలో సంక్షేమ అభివృద్ధి విషయంలో దేశంలోనే తెలంగాణ రైజింగ్ పేరుతో నెంబర్ వన్ రాష్ట్రంగా నిలుస్తుందని అన్నారు. ఇప్పటికే గత రెండేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో పార్టీ,ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రణవ్..**

పరిస్థితి బాగోలేక ఆసుపత్రులపాలైన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ జమ్మికుంట వీణవంక ఇల్లందకుంట మండల,పట్టణ పరిధిలోని 73 మంది లబ్ధిదారులకు 25లక్షల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. చెక్కులు తీసుకున్న వారు వెంటనే బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని లబ్ధిదారులను కోరారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా మడికొండ సురేందర్ రావు ఎన్నిక



జమ్మికుంట డిసెంబర్ 28 (వాయిస్ టుడే): జమ్మికుంట మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా మడికొండ సురేందర్ రావు ఎన్ను కోబడ్డారు. సురేందర్ రావు కు 11 మంది సర్పంచులు మద్దతు తెలిపారు. గంద్రపల్లె సర్పంచ్ తోట కవిత- లక్ష్మణ్,బిజిగిరి షరీఫ్ సర్పంచ్ రాచపల్లి వనజ- రాజయ్య,వెంకటేశ్వర్ల పల్లె సర్పంచ్ పోల్సాని వినోద-నారాయణ రావు, శంభుని పల్లె సర్పంచ్ రాసపల్లి కోమల-సదానందం, అంకుశ పురం సర్పంచ్ కావడి కుమారస్వామి, సైదాబాద్ సర్పంచ్ పూప్పల రాజారాము,పెద్దంపల్లి సర్పంచ్ ఎగిత పద్మ-కుమార్ ,జగ్గయ్య పల్లె సర్పంచ్ గట్టు హేమలత- వీరన్న , నాగంపేట సర్పంచ్ కప్పల పోచయ్య , పాపక్కపల్లె సర్పంచ్ గజవేణి లక్ష్మి -ఐలయ్య లు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావురావు , సింగిల్ విండో మాజీ చైర్మన్ పొనగంటి సంపత్, మాదిరెడ్డి వెంకటరెడ్డి,బల్మూరి సుబ్బారావు,తోట లక్ష్మణ్ మాజీ ఎంపీటీసీ రాజయ్య పలువురు నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మడికొండ సురేందర్ రావు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క సర్పంచులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజులలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు.

# జమ్మికుంటలో అత్యాధునిక స్టేడియం, సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ కోసం 6.50 కోట్ల రూపాయలు మంజూరు

### కేంద్రమంత్రి బండి సంజయ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పట్టణ బి జె పి శ్రేణులు



జమ్మికుంట డిసెంబర్ 28 (వాయిస్ టుడే): కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో కేంద్రం ప్రభుత్వం 6 కోట్ల 50 లక్షల రూపాయలు నిధుల మంజూరుకు జాతీయ క్రీడలు, యువజన శాఖ పరిపాలనా అనుమతి ఇచ్చిందని బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా వద్ద ప్రధాని మోడీ, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

ఈసందర్భంగా కొలకాని రాజు, ఆకుల రాజేందర్, బైరెడ్డి వెంకటరమణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువత, విద్యార్థుల ప్రతిభకు జమ్మికుంట వేదిక కానుందని, విద్యార్థులు విద్యతో పాటు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగించే క్రీడల్లో రాణించి ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పొందవచ్చు అని, ఉత్తర తెలంగాణ యువ క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి శిక్షణకు వసతులు కల్పించి జమ్మికుంట చుట్టూ పక్కల గ్రామాల యువతీ, యువకులను జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు గా తీర్చి దిద్దవచ్చని ఆలోచనతో కేంద్ర మంత్రి బండి సంజయ్ నిధులు మంజూరు చేయించిన శుభ సందర్భంగా జమ్మికుంట పట్టణంలో పాలాభిషేకం నిర్వహించామని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలకు (IAAF / World Athletics) అనుగుణంగా 4-లేన్ 400 మీటర్ల సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతి ఇచ్చింది. ఈ ప్రాజెక్టును "ఖేలో ఇండియా పథకం" కింద చేపట్టనున్నారు. ఇందుకోసం కేంద్రం తన వంతుగా ?6.50 కోట్లు మంజూరుకు పాలనాపరమైన అనుమతినిచ్చింది. ఈ మేరకు యువజన అభివృద్ధి, పర్యాటకం %ఁ% సంస్కృతి (క్రీడలు) శాఖ అండర్ సెక్రటరీ చంచల్ రాష్ట్ర ప్రభుత్వానికి అధికారికంగా పాలనాపరమైన అనుమతినిస్తూ లేఖ రాశారని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కైలాసకొటి గణేష్, దొంతుల రాజ్ కుమార్, రాజేష్ ఠాకుర్, పల్లపు రవి, బచ్చు శివ, అబ్బిడి తిరుపతి రెడ్డి, బుజునూరు ఉప సర్పంచ్, రాకేష్ ఠాకూర్, ఎమనగండ్ల రామస్వామి, మోడం రాజు, రాము, తూడి రవిచందర్, మ్యాదరి శంకర్, పొనగంటి రవి, ఉడుగుల మహేందర్, ఆకుల తిరుపతి, పోచయ్య, సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన స్నేహితులు



బోయినపల్లి డిసెంబర్ 28: మండలం తడగొండ లో యూత్ నాయకుడు ఆముదాల మహేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం రోజు శబరిమల అయ్యప్ప ప్రసాదాన్ని అందజేసిన సాయి రెడ్డి తో పాటు స్నేహితులు ఎండి అస్లాం , పిట్టల అనిల్ పాల్గొని ఆముదాల మహేందర్ రెడ్డి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## బోయినపల్లిలో గాంధీ చిత్రపటాలతో కాంగ్రెస్ నాయకులు నిరసన



బోయినపల్లి డిసెంబర్ 28 ( వాయిస్ టుడే ప్రతినిధి): ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ బోయినపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు గాంధీ చిత్రపటాలతో నిరసన తెలిపారు. ఉపాధి హామీ పథకం నుంచి గాంధీజీ పేరును తొలగించడం కేంద్ర ప్రభుత్వ కుట్ర అని మండల పార్టీ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి విమర్శించారు. స్వాతంత్ర్య సమరయోధుల పేర్లు మనుగడలో లేకుండా చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, మాజి డిసిఎంఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కోట్టపల్లి సుధాకర్, ఏఎంసి వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సర్పంచ్ బీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సర్పంచ్ కౌడగాని వెంకటేష్, సర్పంచ్లు నల్లమోహన్,ఏనుగుల కనకయ్య,ఇల్లందుల రాజేశం,జంగం అంజయ్య, సుద్దాల మధు, గంగాధర కావ్య లక్ష్మణ్,గంగయ్య, మాజీ సర్పంచ్ లు సత్యనారాయణ రెడ్డి,కోరేపు నరేష్,పెంచాల సత్తయ్య,ఉపసర్పంచ్ లు మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి,గంగారెడ్డి, కళ్లేపల్లి చంద్రయ్య, నాయకులు బాబు,లాల్ కనుకయ్య, లక్ష్మారెడ్డి, ప్రవీణ్, లక్ష్మణ్,కొండ మల్లయ్యా,మెరుపుల మహేష్,ఏమిరెడ్డి సురేందర్ రెడ్డి,జాగీరు వెంకటేష్, రామంచ శేఖర్,జనార్దన్, శ్రీనివాస్ ,మహేందర్, నజీర్,లక్ష్మణ్, ప్రశాంత్.పరుశరాములు, బోయిని పరుశరాములు, గుంటి జలంధర్, రాములు,అనంతరెడ్డి,రమేష్,కన్నం రాజులు ఉన్నారు.



## జెడ్పిహెచ్ఎస్ అభివృద్ధి కమిటీ .. సర్పంచ్ కనుకయ్యకు సన్మానం

బోయినపల్లి డిసెంబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి) : మండలంలోని విలాసాగర్ గ్రామ సర్పంచ్ ఎనుగుల కనకయ్య టిఎన్జిఓఎస్ ఫంక్షన్ హాల్‌లో విలాసాగర్ జెడ్పిహెచ్ఎస్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జిఓఎస్ అధ్యక్షులు మారం జగదీశ్వర్ , జెడ్ పి హెచ్ ఎస్ అభివృద్ధి కమిటీ జనరల్ సెక్రటరీ గడప కోటేశ్ , ట్రెజరర్ రుద్ర ఆంజనేయులు పాల్గొన్నారు. సత్తయ్య కొండ రాజయ్య , స్వదేశ్ కుమార్ , పొలాడి వెంకటేశ్వర రావు , చారి , గడప నారాయణయ్య , ముమ్మడి శ్రీనివాస్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చిగురుమామిడి మండల ప్రజలకు ఎస్ఐ హృదయపూర్వక కృతజ్ఞతలు



చిగురుమామిడి, డిసెంబర్ 28 (వాయిస్ టుడే): చిగురుమామిడి మండలంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా కొంతకాలం పాటు ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం నా జీవితంలో ఎంతో గర్వకారణమని సంబంధిత ఎస్ఐ పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధులు నిర్వహించడం ద్వారా అపారమైన సంతృప్తి పొందానని తెలిపారు. తన సేవా కాలంలో మండల ప్రజలు పోలీస్ శాఖకు సంపూర్ణ సహకారం అందించడం వల్లనే విధులను సమర్థవంతంగా నిర్వహించగలిగానని ఆయన అన్నారు. గ్రామ పెద్దలు, యువత, మహిళలు సహా ప్రతి పౌరుడు చట్టాన్ని గౌరవిస్తూ అందించిన సహకారానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా, తనతో కలిసి పనిచేసిన సహచర అధికారులు, పోలీస్ సిబ్బంది, హెూంగార్డులు నిరంతరం నిబద్ధతతో పని చేసి అండగా నిలిచినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి అంకితభావం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం సాధ్యమయ్యేది కాదని పేర్కొన్నారు. చిగురుమామిడి మండలంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖతో సమన్వయం పాటిస్తూ ప్రజలకు నిజమైన సమాచారం చేరవేసిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సేవలను కూడా ఎస్ఐ కొనియాడారు. వారి బాధ్యతాయుత పాత్ర ప్రజల్లో అవగాహన పెంచడంలో ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. చిగురుమామిడి మండల ప్రజలతో కలిసి పనిచేసిన ప్రతి క్షణం తనకు మధురమైన జ్ఞాపకంగా నిలుస్తుందని, ఈ ప్రాంత ప్రజల ప్రేమాభిమానాలు ఎప్పటికీ తన హృదయంలో నిలిచిపోతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో మండల ప్రజలందరూ సుఖశాంతులతో, ఐక్యతతో జీవించాలని హృదయపూర్వకంగా ఆకాంక్షించారు.

# ఇల్లందకుంటలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఇల్లందకుంట డిసెంబర్ 28 (వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. మరియు మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో గాంధీజీ పేరు తొలిగించినందుకు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పెద్ది కుమార్ సీనియర్ నాయకులు కనుమల్ల సంపత్ మాట్లాడుతూ దేశ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యంలో మైలురాయి. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ రూపకల్పనలో కాంగ్రెస్ పార్టీ పాత్ర అత్యంత కీలకం అని, స్వాతంత్ర్య పోరాటం నుంచి ఇప్పటి వరకూ దేశాన్ని ముందుకు నడిపించిన అనేక చారిత్రక నిర్ణయాలు కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలోనే జరిగాయి. భారత రాజ్యాంగం, సార్వత్రిక ఓటు హక్కు, సెక్యులరిజం, ఫెడరలిజం వంటి ప్రజాస్వామ్య మూల స్తంభాలను బలపరిచిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని పేర్కొన్నారు.

పేదలు, రైతులు, కార్మికులు, విద్యార్థుల కోసం తీసుకువచ్చిన చట్టాలు %-

భూ సంస్కరణల

ఉపాధి హామీ ఆహార భద్రత చట్టం

విద్య హక్కు చట్టం వంటి కార్యక్రమాలను ఎన్నో ప్రవేశపెట్టింది అని, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచే ప్రయత్నాలు జరుగుతున్న నేటి పరిస్థితుల్లో, కాంగ్రెస్ ఆలోచనా విధానం ఇప్పటికీ ప్రాసంగికమే అన్న అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాం అన్నారు. దేశ ఐక్యత, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలంటే కాంగ్రెస్ పాత్ర అనివార్యమని తెలియజేసారు.

అనంతరం కేంద్ర ప్రభుత్వం MGNREGA నుంచి దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహాత్మా గాంధీ పేరును తొలిగించి ఒక దుశ్చర్యకు తెరలేపింది అని, మహనీయులను అవమానించిన కారణంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో కరీంనగర్ డీసీసీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమ చేపట్టడం జరిగింది అన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పూర్తిగా దేశ గౌరవాన్ని దెబ్బతీసేలా బీజేపీ విధానం కొనసాగుతోందని, MGNREGA నుంచి జాతి పిత మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ తీవ్రంగా ఖండించారు.

భారతదేశ గ్రామీణ కార్మికులకు గౌరవం, ఉపాధి, న్యాయమైన మరియు సకాలంలో పరిహారం పొందే హక్కును పొందేందుకు మేము సమిష్టిగా పోరాడుతామని ఈ సందర్భంగా వారు తెలియజేసారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను మాకుకోకుంటే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో: కల్లెం సత్యనారాయణ రెడ్డి, సర్పంచులు కోరకండ్ల శ్రీనివాస్, ముష్కే కుమార్, ఉప సర్పంచ్ ఆరెల్లి రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ద శివకుమార్, రామాలయ ధర్మకర్తలు కారింగుల రాజేందర్ ,బొమ్మ శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు మీసా రాజయ్య ,మద్రి వీరారెడ్డి, బైరెడ్డి కొండల్ రెడ్డి, మేకల సురేష్ ,మూడెడ్ల రమేష్, తోడేటి కిషన్ , ఎండి అజ్గర్, మారేపల్లి వేణు, రావుల రాజబాబు, గైకోటి రాజు, తోడేటి మధు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.







# బీసీ సర్పంచులే బీసీ ఉద్యమానికి వెన్నెముక

### బీసీ రిజర్వేషన్ల సాధనకు రాజకీయాలకు అతీతంగా పోరాటం

### బీసీ బిడ్డ సాయి ఈశ్వర చారికి ఘన నివాళులు



రాజన్న సిరిసిల్లా, డిసెంబర్ 27: వాయిస్ టుడే బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్లా జిల్లాలో నూతనంగా ఎన్నికైన బీసీ సర్పంచులకు మున్నూరు కాపు సంఘ భవనంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ ముఖ్య అతిథిగా హాజరై సర్పంచులను సన్మానించారు. ఈ సందర్భంగా కొండ దేవయ్య మాట్లాడుతూ, బీసీల హక్కుల సాధన కోసం బీసీ సర్పంచులు రాజకీయాలకు అతీతంగా ముందుండి బీసీ ఉద్యమాన్ని నడిపించాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ల సాధనలో వెనుకడుగు వేయబోమని స్పష్టం చేస్తూ, బీసీల జనాభా దామాషా ప్రకారం కోటా%-%వాటా కేటాయించాల్సిందేనని డిమాండ్ చేశారు.

రాజన్న సిరిసిల్లా జిల్లాలో మొత్తం 260 సర్పంచ్ స్థానాలకు గాను 120 మంది బీసీ సర్పంచులు విజయం సాధించారని తెలిపారు. అందులో 56 స్థానాలు బీసీలకు రిజర్వ్ కాగా, జనరల్ స్థానాల్లో 64 మంది బీసీ అభ్యర్థులు గెలవడం బీసీల ఐక్యతకు, రాజకీయ చైతన్యానికి నిదర్శనమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12,733 సర్పంచ్ స్థానాలకు గాను 5,013 స్థానాల్లో బీసీలు గెలుపొందడం రాష్ట్ర బీసీ వర్గాలకు గర్వకారణమని పేర్కొన్నారు.

సన్మాన కార్యక్రమానికి ముందు బీసీ రిజర్వేషన్ల అమల్లో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ, నిరాశతో ప్రాణత్యాగం చేసిన విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ, బీసీ బిడ్డ సాయి ఈశ్వర చారికి సమావేశం మౌనం పాటించి ఘన నివాళులు అర్పించింది. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఇలాంటి త్యాగాలు మళ్లీ జరగకూడదని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ, బీసీల సాధికారిత కోసం గ్రామీణ స్థాయిలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. బీసీలు సంఘటితంగా ఉంటేనే రాజకీయ, ఆర్థిక, విద్య, ఉద్యోగ రంగాల్లో హక్కులు సాధ్యమవుతాయని అన్నారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి పలువురికి సభ్యత్వాలను అందజేశారు.

జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బొప్ప దేవయ్య పటేల్, బీసీ సంఘం జిల్లా నేత మారం కుమార్ మాట్లాడుతూ, బీసీల పోరాటం ఎవరికి వ్యతిరేకం కాదని, బీసీ సమస్యల పరిష్కారం కోసమేనని స్పష్టం చేశారు. ఐక్యతే మహాబలమని, బీసీలు ఒక్కతాటిపై నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రంగు వెంకటేష్ గౌడ్, కూరగాయల కొమురయ్యతో పాటు జిల్లా బీసీ సాధికారిత సంఘం నేతలు తీగల శేఖర్ గౌడ్, గుజ్జె శివరాం, కందుకూరి రామా గౌడ్, కొండ కనుకయ్య, లింగం పెల్లి దేవయ్య, చింతలకోటీ రామస్వామి గౌడ్, ఇల్లందుల వెంకటేష్, మైలారం రాము, బుర్ర దశ గౌడ్, పినిశెట్టి శేఖర్, ముద్రకోలా వెంకన్న, కుంభం రవీందర్, జవ్వాజి అంజయ్య, తూమ్ రాజు, కోరుధాల తిరుపతి, బుర్ర లక్ష్మిరాజం తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు తోడ్పాటు అభినందనీయం

### పట్టణంలో న్యూ మినీ బ్యాంక్వెట్ మినీ ఫంక్షన్ హాల్ ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా డిసెంబర్ 28 వాయిస్ టుడే: నిరుపేదలకు సహకరించేందుకు ఫంక్షన్ హాల్ నేత ముందుకు రావడం అభినందనీయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని సుభాష్ నగర్ లో నూతనంగా నిర్మాణం చేసిన న్యూ బ్యాంక్వెట్ మినీ ఫంక్షన్ హాలును ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు ఫంక్షన్ హాల్ కుటుంబ సభ్యులు పూల వర్షం కురిపించి ఆహ్వానించారు. మాట్లాడుతూ మినీ ఫంక్షన్ హాల్ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా, నిర్వాహకులు తగుజాగ్రత్తలు తీసుకొని అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. శుభ కార్యములకు న్యూ బ్యాంక్వెట్ మినీ ఫంక్షన్ హాల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్,మాజీ జిల్లా పరిషత్ సభ్యులు ఐల రమేష్, అమీరి శెట్టి రాజలింగం, తిరుపతి, కందుకూరి ప్రకాష్ రావు, రిటైర్డ్ ప్రొఫెసర్ రుద్రారపు కనకయ్య, ముస్త్యాల రవీందర్, రాజేంద్రప్రసాద్, హకీమ్, రహీం, పహీమ్, నిర్వాహకులు మహమ్మద్ అలీ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## సైదాపూర్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరణ



సైదాపూర్ డిసెంబరు 28 (వాయిస్ టుడే):కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో సైదాపూర్ మండల నూతన ఎస్సై గా పి స్వాతి ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన సిహెచ్ తిరుపతి కరీంనగర్ సిసిఆర్బికి బదిలీ అయ్యారు.గతంలో మానకొండూరులో ఎస్సైగా పనిచేసిన స్వాతి బదిలీపై సైదాపూర్ కు వచ్చారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలో శాంతిభద్ర పరిరక్షణకు కృషి చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.

## అర్ధరాత్రి యూరియా అక్రమ విక్రయాలు!

చింతకాని: జిల్లాలో సోమవారం నుంచి యాప్ ద్వారా రైతులు యూరియా బుక్ చేసుకొని కొనుగోలు చేయాల్సి ఉంది. యాప్ విక్రయాలను తప్పించుకొనేందుకు చింతకాని మండలంలో ఓ దుకాణదారుడు అక్రమ మార్గంలో రాత్రి పొద్దుపోయే వరకూ విక్రయాలు కొనసాగించాడు. రూ.450 గుళికల ప్యాకెట్‌ను యూరియా బస్తాకు లింక్ పెట్టి విక్రయించినట్లు రైతులు తెలిపారు. ఈ క్రమంలో యూరియా కోసం రాత్రి 10.30 గంటల సమయంలో రైతులు, రైతు కుటుంబీకులు దుకాణం వద్ద పెద్ద ఎత్తున బారులుదీరాల్సిన దుస్థితి నెలకొంది.

**అక్రమం ఇలా.. :** ప్రతి దుకాణదారుడు యూరియా నిల్వలు ఆదివారం మధ్యాహ్నం 4 గంటలకు ఆన్‌లైన్‌లో నమోదు చేసి విక్రయాలు నిలిపివేయాలని వ్యవసాయశాఖ అధికారులు ఆదేశాలు ఇచ్చారు. నాగులవంచ ప్రధాన రహదారిలో ఉన్న ఓ ఎరువుల దుకాణదారుడు నిబంధనలను బేఖాతరు చేస్తూ రాత్రి 8 గంటల నుంచి విక్రయాలు ఆరంభించాడు. విషయం తెలుసుకున్న నాగులవంచ, తిమ్మినేనిపాలెం, తిరుమలాపురం, పాతర్లపాడు, సీతంపేటకు చెందిన రైతులు పెద్దఎత్తున దుకాణం వద్దకు ట్రాక్టర్లు, ఆటోలు తీసుకొని వచ్చారు. దీంతో ఆ ప్రాంతంలో కొద్దిసేపు ట్రాఫిక్ సైతం నిలిచిపోవడం గమనార్హం. వ్యవసాయశాఖ అధికారులకు రైతులు ఫిర్యాదు చేసినా రాత్రి 10.30 వరకూ విక్రయాలు కొనసాగించటం గమనార్హం. అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణలోపంతోనే ఈ పరిస్థితి నెలకొందని, యూరియాకు గుళికలు లింక్ పెట్టడం సరికాదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వ విశేష కృషి మంత్రి కోమటిరెడ్డి



మాడుగులపల్లి, డిసెంబర్ 28 (వాయిస్ టుడే) : బాలికలు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. చదివితేనే అభివృద్ధి సాధ్యమని ఆయన చెప్పారు. ఆదివారం మంత్రి నల్గొండ జిల్లా, మాడుగులపల్లి మండల కేంద్రంలో సుమారు 6 కోట్ల 74 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ పాఠశాల, కళాశాల భవనాలను ప్రారంభించారు. అంతేకాక 64 లక్షల 50 వేల రూపాయలతో నిర్మించనున్న ప్రహరికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అమ్మాయిలు పట్టు పట్టి చదివి పైకి రావాలని, మాడుగుల పల్లి కేజీబీవీ నుండి గతంలో మంచి ర్యాంకు సాధించిన విద్యార్థినిని విశాఖపట్నం కు ఫ్లైట్ ద్వారా పంపించడం జరిగిందని, ఈ సంవత్సరం ఎంసెట్లో మంచి ర్యాంకు తెచ్చుకున్న వారి చదువు ఖర్చులన్ని తానే భరిస్తానని మంత్రి తెలిపారు. మాడుగుల పల్లి కె జి బి వి పాఠశాల అభివృద్ధికి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అవసరమయ్యే సహకారాన్ని అందిస్తానన్నారు .అందువల్ల అమ్మాయిలు బాగా కష్టపడి చదువుకోవాలని, అబ్దుల్ కలాం చెప్పినట్లు మంచి కలలు కనడమే కాకుండా సాధించుకోవాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను సొంత పిల్లల్లా భావించి చదువు చెప్పాలని అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో బొట్టుగూడా ప్రాథమిక పాఠశాలను ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 3 కోట్ల రూపాయల వ్యయంతో అధునాతన సౌకర్యాల తో నిర్మాణం చేపట్టడం జరిగిందని, సంక్రాంతి లోపు రాష్ట్ర ముఖ్యమంత్రి చేత దానిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ప్రతిభ ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని, అందువల్ల ప్రజలు ప్రైవేటు పాఠశాలల వైపు ఆలోచించవద్దని తెలిపారు.నల్గొండ జిల్లా కేంద్రంలో 200 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులు పురోగతిలో ఉన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా 20000 కోట్ల రూపాయలు ఖర్చు చేసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. కెజిబివి పాఠశాలకు డ్యూయల్ డెస్క్ లు కావాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కోరిన మీదట మంత్రి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అవసరమైన ఫర్నిచర్ ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు. మాడుగుల పల్లి మండల కేంద్రంలో 14 కోట్ల రూపాయలతో తహసిల్దార్, ఎంఈఓ, పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ గత సంవత్సరం బాగా చదివి మంచి జిపిఎ తెచ్చుకున్న విద్యార్థులను ఫ్లైట్ ద్వారా విశాఖపట్నం పంపించామని, ఈ సంవత్సరం స్థలంతో నిమిత్తం లేకుండా దేశంలో ఎక్కడికైనా పంపిస్తామని, అందువల్ల కష్టపడి చదవాలని చెప్పారు. మాడుగుల పల్లి కె జి బి వి కి కొత్త బిల్డింగు రావడం వల్ల అన్ని సౌకర్యాలు సమకూరుతాయని, అందువల్ల బాగా చదువుకొని సమాజంలో ఉన్నత స్థానాలు పొందాలని చెప్పారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , మాడుగులపల్లి సర్పంచ్ ఆరూరి నరేష్ ,తదితరులు మాట్లాడారు. ముందుగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సునీత పాఠశాల రిపోర్టు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ వై .అశోక్ రెడ్డి, డీఈవో బిక్షపతి, తహసిల్దార్, ఎంపీడీవో,ఎం ఈ ఓ, ప్రజా ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.



## సర్పంచ్‌కు ఘన సన్మానం

మాడుగుల పల్లి డిసెంబర్28: (వాయిస్ టుడే): మాడ్గులపల్లి మండలంలోని బొమ్మకల్లు గ్రామపంచాయతీ సర్పంచ్ బొమ్మకంటి కల్పన కిరణ్ దంపతులను ఆదివారం బంధుమిత్రులు వారికి తన స్వగృహంలో ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మ కంటి రామ్ కుమార్ శ్రీనివాస్ కృష్ణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహణ

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా డిసెంబర్-28 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని నెహ్రూ విగ్రహం వద్ద జాతీయ కాంగ్రెస్ పార్టీ నూట నలభై ఒకటవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పోరాడిన ఒక ఉద్యమం, గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్, వంటి ఎందరో మహానుభావుల త్యాగాల పునాదులపై ఈ పార్టీ నిలబడిందన్నారు. పేదవాడికి, దళితులు గిరిజన హక్కుల కోసం పోరాడాలన్న కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు.పరాయి పాలన బానిస సంకెళ్ళ నుంచి దేశాన్ని విముక్తి చేసిన పార్టీ, దేశ ప్రజలకోసం సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ముందు సాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, దన్నాయక్ దామోదర్ రావు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, శ్రీగిరి శ్రీనివాస్, సాయిరి మహేందర్, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, బిరుదు కృష్ణ, పన్నాల రాములు, అమిరిశెట్టి రాజలింగం, తిరుపతి, ఉస్తేం గణేష్, మహమ్మద్ రఫీక్, దున్నపోతుల రాజయ్య, పన్నాల రాములు, దుగ్యాల సంతోష్ రావు, గాదాసు రవీందర్,నారాయణరావుపల్లి సర్పంచ్ రాజిరెడ్డి, భూపతిపూర్ సర్పంచ్, చిన్నయ్య, నరసయ్య పల్లి సర్పంచ్ తిరుమల్ రావు, ఏరు కొండ రమేష్ , గర్రెపల్లి ఉపసర్పంచ్ నవీన్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, పల్ల సురేష్, ఆవుల శివ, మియాపూర్ సర్పంచ్, మేకల పోచాలు, ఉపసర్పంచ్, పూరెల్ల సదానందం, పురం కిషన్ రావు,లతో పాటు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



## కాంగ్రెస్ పార్టీలోకి నీరుకుల్ల సర్పంచ్ కాంపెల్లి సతీష్ కుమార్

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా డిసెంబర్-28 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం నీరుకుల్ల గ్రామంలో నూతనంగా ఎన్నికై, స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన, గ్రామ సర్పంచి కాంపెల్లి సతీష్ కుమార్, వార్డు సభ్యులు ముత్యం జ్యోశీల, దుగ్యాల భూం రావు,లు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలకు పరిష్కారం దిశగా కృషి చేయాలని అన్నారు. అనంతరం సర్పంచ్ కాంపెల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ, నీరుకుల్ల గ్రామాన్ని ప్రజల,సభ్యుల సహకారంతో అన్ని విధాల అభివృద్ధి చేస్తానని గ్రామంలో ఎటువంటి సమస్యలు లేకుండా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని, దీనికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీరుకుల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విలేజ్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఉదయ్ శంకర్ పాటిల్



ఝరాసంగం డిసెంబర్ 28: ఝరాసంగం మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా విలేజ్ లెవల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఉదయ్ శంకర్ పాటిల్. హాజరై, టోర్నమెంట్‌ను ప్రారంభించారు. మైదానానికి విచ్చేసిన ఆయనకు స్థానిక యువత, క్రీడాకారులు ఘన స్వాగతం పలికారు. ఉదయ్ శంకర్ పాటిల్ స్వయంగా బ్యాట్ పట్టి తొలి బంతిని ఎదుర్కొని టోర్నమెంట్ ప్రారంభించడం కార్యక్రమాన్ని ఈ సందర్భంగా. మాట్లాడుతూ, యువత కేవలం చదువులకే పరిమితం కాకుండా క్రీడల్లోనూ సత్తా ప్రదర్శించాల్సిన అవసరం ఉన్నదని, గ్రామీణ ప్రాంతాల్లో టోర్నమెంట్‌లు క్రీడాభివృద్ధికి కీలకమని తెలిపారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి, క్రమశిక్షణతో ఆడుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, టోర్నమెంట్ నిర్వాహక కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యుడు మల్లికార్జున్ పాటిల్, రాజేందర్ సింగ్.మాజీ సర్పంచ్ పెంటయ్య,అశ్రఫ్ అలీ.శ్రీకాంత్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.